


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

# ఒకే ఒక్క ఫోన్ కాల్...



దేశంలోనే అతి పెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఏపీకి రప్పించింది...

ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల చరిత్రను తిరగరాసింది...

ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చబోతోంది...

యువ నేత ఉక్కు సంకల్పం రాష్ట్రానికి మణిహారం...

## దేశంలోనే అతిపెద్ద

## గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్

### తొలిదశ ప్లాంట్ కు నేడే శంకుస్థాపన

IMPORT

EXPORT


## రూ.1.5 లక్షల కోట్ల


పెట్టుబడులతో అనకాపల్లి జిల్లా దశను మార్చే ప్రాజెక్టు

AM/NS INDIA
ArcelorMittal Nippon Steel India

## 1 లక్ష


మందికి ప్రత్యక్ష,
పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు







# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## పాలనలో మోదీ రికార్డు

తన రాజకీయ జీవితంలో ప్రధాని మోదీ మరో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. *8,931* రోజులపాటు (గుజరాత్ సీఎం పదవీకాలం సహా) ఎలాంటి విరామం లేకుండా దేశంలో సుదీర్ఘకాలం ప్రభుత్వ అధిపతిగా పనిచేసిన వ్యక్తిగా నిలిచారు. ఇప్పటి వరకు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న ఈ రికార్డును మోదీ అధిగమించారు.

### ఘనత సాధించిన మోదీకి అభినందనలు

- సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్

- వివరాలు 3 లో..



# అప్పుడు ఐటీ... ఇప్పుడు క్వాంటం


- నాలెడ్జి ఎకానమీని ఊహించే ఐటీకి ప్రోత్సాహం
- ప్రాజెక్టుల నిర్వహణలో పీపీపీలది సక్సెస్ ఫార్ములా
- యువ పారిశ్రామికవేత్తలకు ఏపీ రెడ్‌కార్పెట్
- సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

హైదరాబాద్‌ను మించేలా అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. వైకాపా పాలనలో అమరావతిని పూర్తిగా పక్కన పడేశారని ఆవేదన వ్యక్తంచేశారు. అత్యంత అధునాతన టెక్నాలజీతో అమరావతిని స్మార్ట్ సిటీగా మారుస్తామన్నారు. కృత్రిమ మేధ వినియోగం, విస్తరణ లక్ష్యంగా గచ్చిబౌలిలోని ఐఎస్బీలో ఏర్పాటు చేసిన సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్లో చంద్రబాబు పాల్గొన్నారు.

2


### మరో యువగళం హామీ నెరవేర్చిన మంత్రి లోకేష్

- సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని
- రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు



- వివరాలు 3 లో..

# ఫలించిన ఉక్కు సంకల్పం!





- విశాఖ మెడలో ఆర్సెల్లార్ మణిహారం
- పారిశ్రామికరంగంలో ఇదో ప్రగతి అడుగు
- కేంద్రమంత్రులతో కలిసి నేడు సీఎం భూమిపూజ
- రూ.1,35,964 కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమ
- ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమందికి ఉపాధి
- ఏడాదికి 17.8 ఎంటి టన్నుల ఉక్కు ఉత్పత్తి




ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు కొడిగట్టకుండా రెండు చేతులూ అడ్డుపెట్టి పరిరక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. నేడు మరో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నారు. ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామి సంస్థ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా సంస్థ *17.8* మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో రాష్ట్రంలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను నెలకొల్పుతోంది. దీనికి నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భూమిపూజ చేయనున్నారు. రూ.*1,35,964* కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటుకానున్న ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. *5,465* ఎకరాల్లో మొత్తం రెండు దశల్లో ఈ గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టు సాకారంకానుంది.

3

### రూ.5 వేల కోట్లతో బీచ్ కారిడార్

- సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధమవుతోంది
- సీఐఐ సదస్సులో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



- వివరాలు 6 లో..

## సీఎం సభకు విస్తృత ఏర్పాట్లు

- నేడు స్టీల్‌ప్లాంట్ భూమి పూజ, సభ
- పాటిమీద గ్రామంలో సిద్ధమైన వేదిక
- వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయింపు

5



### విశాఖ చేరుకున్న మంత్రి లోకేష్



4

## చేనేత వస్త్రాలు కొని నేతన్నకు అండగా ఉందాం



- మన కళాకారుల కుటుంబాలకు చేయూతనిద్దాం
- బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ మంత్రి సవిత
- జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన సందర్శన
- నాలుగురోజుల్లో రూ.47 లక్షల సరుకు అమ్మకాలు


6

### కృష్ణా వర్సిటీకి మంచి రోజులు

- కొత్త రిజిస్ట్రార్ నియామకానికి పచ్చజెండా
- అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది భర్తీకి నిర్ణయం
- త్వరలో వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కొత్త కమిటీ
- తర్వాత సుమారు 100 పోస్టుల భర్తీ
- యూనివర్సిటీకి రూసా నిధులు మంజూరు
- ఇంకా పలు అభివృద్ధి పనులకు ఊతం

8





# అప్పుడు ఐటీ...

# ఇప్పుడు క్వాంటం

- నాలెడ్జి ఎకానమీని ఊహించే ఐటీకి ప్రోత్సాహం
- ప్రాజెక్టుల నిర్వహణలో పీపీపీలది సక్సెస్ ఫార్ములా
- యువ పారిశ్రామికవేత్తలకు ఏపీ రెడ్‌కార్పెట్
- సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు



హైదరాబాద్ (చైతన్య రథం): మూడు దశాబ్దాల క్రితంనాటి విజన్ ఇప్పుడు ప్రతిఫలాలు ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గతంలో అమలు చేసిన ఐటీ, టెక్నాలజీ, విద్యుత్ సంస్కరణలు ఇప్పుడు ప్రయోజనాలను దక్కేందుకు కారణమవుతున్నట్టు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఈవో సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026, ట్రాన్స్‌ఫార్మింగ్ ఏఐ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సులో 'ది ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీథింగ్' అనే అంశంపై ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను పంచుకున్నారు. నాలెడ్జి ఎకానమీదే భవిష్యత్తు అని ఆలోచన చేసి టెక్నాలజీని ప్రోత్సహించి ఐటీని అందిపుచ్చుకున్నామని గుర్తు చేసుకున్నారు. వ్యవసాయాధారిత రాష్ట్రంగా ఉన్న అప్పటి ఉమ్మడి ఏపీని పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే ఆర్థిక సంస్కరణల్ని అందిపుచ్చుకున్నామన్నారు. ఐటీకి ఇచ్చిన ప్రోత్సాహం కారణంగానే బెంగుళూరు, చెన్నైలాంటి నగరాలను వదిలి మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లోకి అడుగుపెట్టిందన్నారు. ఐఎస్‌బీ, జీనోమ్ వ్యాలీలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు వచ్చాయన్నారు. గతంలో తీసుకున్న నిర్ణయాలవల్లే ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలూ ఫార్మా రంగంలోనూ నెంబర్ వన్‌గా ఉన్నాయన్నారు. కరోనా సమయంలోనూ ప్రపంచానికి హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ వ్యాక్సిన్ అందించిందన్నారు. రాజకీయ కారణాలవల్ల ఏపీ రెండు రాష్ట్రాలుగా విడిపోయినా.. గతంలో తీసుకువచ్చిన సంస్కరణలు తెలుగు ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచాయని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు.

ఇప్పుడు ఇక క్వాంటం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్స్‌లాంటి భవిష్యత్ టెక్నాలజీలతో రాష్ట్రంలో సుపరిపాలన అందించేలా కార్యాచరణ చేస్తున్నామని సీఎం వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ అమ్మోనియాలాంటి రంగాలు విద్యుత్ రంగాన్ని శాసిస్తాయని, సుస్థిర విద్యుదుత్పాదనతో విద్యుత్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం రాబోదన్నారు. ప్రస్తుతం యుద్ధ ప్రభావం నేపథ్యంలో ఎల్పీజీ కొరత ఏర్పడిందని.. ఈ కారణంగానే పైప్డ్ నాచురల్ గ్యాస్ సరఫరా కీలకంగా మారిందన్నారు. యుద్ధానంతర పరిస్థితులరీత్యా వివిధ అంశాల్లో మనల్ని మనం సర్దుబాటు చేసుకోవాల్సిన అంశాలు తలెత్తాయన్నారు. దక్షిణ భారత్‌లోనే గ్రీన్ ఇంధనం ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానంలో ఉంటుందన్నారు. ప్రస్తుతం ఏఐలాంటి టెక్నాలజీ ద్వారా తిరుమలలాంటి పుణ్యక్షేత్రాల్లో దర్శనాల కోసం వేచి ఉండే సమయాన్ని కుదించగలిగామని, వేగంగా దర్శనాలు చేయించే సామర్థ్యాన్ని 15నుంచి 20శాతానికి పెంచగలగామన్నారు. ఆధునిక ల్యాబ్ ద్వారా ప్రసాదం తయారీలో వినియోగించే పదార్థాలను నిత్యం పర్యవేక్షిస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలోలా కల్తీ నెయ్యి వినియోగించేందుకు ఇక ఆస్కారం ఉండబోదన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని నిరంతరం తెలుసుకునేలా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నామన్నారు. త్వరలో ఏఐ డాక్టర్ సేవలతోపాటు రైతులకు ఉపకరించేలా ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందించబోతున్నట్టు సీఎం చంద్రబాబు వివరించారు.

## యువపారిశ్రామికవేత్తలకు ఏపీ స్వాగతం

పాలనలో ఇవాళ తీసుకున్న నిర్ణయాలన్నీ రేపటికి చరిత్ర అవుతాయని.. గతంలో తీసుకున్న స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు ఫలితాలు ఇచ్చాయన్నారు. ప్రస్తుతం అమరావతికి టెక్నాలజీ అనుసంధానించి స్మార్ట్ సిటీగా బ్లూ గ్రీన్ రాజధానిగా నిర్మిస్తున్నామన్నారు. రాజధాని నిర్మాణంతోపాటు, పోలవరం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నామని వివరించారు. గోదావరిలో వచ్చే 50 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునేలా ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టు పూర్తయితే ఇతర రాష్ట్రాలకు కూడా ప్రయోజనాలు కలిగేలా చేయవచ్చన్నారు. ఏపీలో మూడు రీజియన్లుగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నామన్నారు. అమరావతిలో త్వరలోనే క్యాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుందని సీఎం వివరించారు. త్వరలోనే క్వాంటం కంప్యూటర్ తయారీకి అవసరమైన పరికరాల తయారీ కూడా చేసేలా ప్రణాళికలు చేశామన్నారు. ఇప్పుడు విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోందని.. రిలయన్స్ కూడా డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. 2047 స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాభివృద్ధికి విజన్ రూపకల్పన చేశామన్నారు. వ్యవసాయం, సేవలరంగం, పారిశ్రామికరంగం అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు రూపొందించుకున్నామని వివరించారు. ఉద్యాన, ఆక్వా రంగాల్లో కూడా ఎగుమతుల ద్వారా వృద్ధి సాధించేలా చర్యలు చేపట్టామని వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో యువ పారిశ్రామికవేత్తల అవసరం చాలా ఉందని.. దీనిని అందిపుచ్చుకోవాలని కోరుతున్నానని సీఎం అన్నారు. ఏపీని దేశంలోనే అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని.. 15 శాతం వృద్ధి రేటు నిలకడగా కొనసాగేలా చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

## పీపీపీలది సక్సెస్ ఫార్ములా

ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుంటూ పీపీపీ విధానంలో జేగురుపాడు విద్యుత్ ప్రాజెక్టు చేపట్టామని సీఎం వెల్లడించారు. 30 ఏళ్ల తర్వాత ఆ ఆస్తి మళ్లీ ప్రభుత్వానికి తిరిగివచ్చిందని సీఎం అన్నారు. చాలా రంగాల్లో ఇదే సక్సెస్ ఫార్ములాగా మారిందన్నారు.

భారత్‌లో చేపట్టిన గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రోడ్డు, ఎయిర్ పోర్టులు ఇలా వేర్వేరు ప్రాజెక్టులు విజయం సాధించాయన్నారు. వేర్వేరు సంస్కరణల ఫలితంగా సంపద పెరిగిందని.. అదే సమయంలో సమాజానికి వెనక్కి తిరిగి ఇవ్వాలన్న ఆలోచన ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గిరిజనులు పండించే అరకు కాఫీని మార్కెటింగ్ చేసేందుకు గతంలో నాందీ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని.. ఇప్పుడు దానిని ప్రపంచవ్యాప్తంగా ప్రమోట్ చేసే బాధ్యతను ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా తీసుకున్నారని వెల్లడించారు. సమాజంలో అట్టడుగున ఉండిపోయిన పేదవారిని ఆదుకునేందుకు పీ-4 ఎంబీకే 10-20 కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. పేదలకు చేయూత అనేది చాలా కీలకమని తద్వారా వారు సామాజికంగా ఆర్థికంగా పైకి ఎదగగలుగుతారని సీఎం వివరించారు. వివిధ దేశాల్లో వయోవృద్ధుల సంఖ్య పెరుగుతోందని.. 2047 తర్వాత భారత్‌లోనూ ఇదే సమస్య వచ్చే అవకాశం ఉందని సీఎం అన్నారు. దక్షిణ భారత్‌లోనూ ఫెర్టిలిటీ రేటు పెరిగేలా చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. అందుకే పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ ద్వారా ప్రోత్సాహం కల్పించాలని నిర్ణయించామన్నారు.

## గత పాలనలో అంతా విధ్వంసమే

2024లో మళ్లీ తాము అధికారంలోకి వచ్చే సమయానికి ఏపీ అంతా సర్వనాశనమైందని, గత పాలకుల ఐదేళ్ల పాలనా కాలంలో బ్రాండ్ పోయిందని.. వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని అన్నారు. రాష్ట్ర విభజనకంటే దారుణగా రాష్ట్ర పరిస్థితి తయారైందన్నారు. ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందని.. అయితే 2024లో కూటమి అధికారంలోకి వచ్చాక కొన్ని ప్రోగ్రెసివ్ నిర్ణయాలు తీసుకుని సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన చేస్తున్నామని వివరించారు. ప్రస్తుతం పెట్టుబడుల్ని ఆకర్షించటంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని వివరించారు. గతంలో అమరావతి నిర్మాణం జరుగుతుండగా గత పాలకులు శ్మశానం అని గేలిచేసి విధ్వంసానికి పాల్పడ్డారన్నారు. ఇప్పుడు మళ్లీ దానిని పునర్నిర్మిస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టును కూడా 2019 వరకూ 72 శాతం పనులు పూర్తి చేశామని.. గత పాలకులు పట్టించుకోక విధ్వంసం చేశారన్నారు. రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రాం వాల్ ధ్వంసమైందని, మళ్లీ అదే పనిని రూ.వెయ్యి కోట్లతో చేపట్టాల్సి వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

## సమ్మిట్‌లో చంద్రబాబు విజన్ ప్రజెంటేషన్

ఈఓ సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్ 2026లో హైదరాబాద్‌ను హైటెక్ సిటిగా మలిచిన తీరుపై నిర్వాహకులు వీడియోను ప్రదర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దటంలో చంద్రబాబు విజన్‌ను నిర్వాహకులు వీడియోలో ప్రదర్శించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చేందుకు ప్రణాళికలు చేస్తున్నారంటూ దాంట్లో పేర్కొన్నారు. 1995నుంచి హైటెక్ సిటీ నిర్మాణం, జీనోమ్ వ్యాలీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మైక్రోసాఫ్ట్‌లాంటి కంపెనీల రాక అంశాలను ప్రస్తావిస్తూ వీడియో ప్రదర్శించారు. ప్రస్తుతం క్వాంటం వ్యాలీ, ఏఐపై ఏపీ ఫోకస్ పెట్టిందంటూ ఇచ్చిన ప్రజెంటేషన్ సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్‌కు హాజరైన పారిశ్రామికవేత్తలను విశేషంగా ఆకట్టుకుంది.

చైతన్యరథం

# ఫలించిన ఉక్కు సంకల్పం!

- విశాఖ మెడలో ఆర్సెల్లార్ మణిహారం
- పారిశ్రామికరంగంలో ఇదో ప్రగతి అడుగు
- కేంద్రమంత్రులతో కలిసి నేడు సీఎం భూమిపూజ
- రూ.1,35,964 కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమ
- ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమందికి ఉపాధి
- ఏడాదికి 17.8 ఎంటి టన్నుల ఉక్కు ఉత్పత్తి

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు కొడిగట్టకుండా రెండు చేతులూ అడ్డుపెట్టి పరిరక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. నేడు మరో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నారు. దీంతో -ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధిలో ఇదొక చారిత్రక అడగుగా నిలవనుంది. ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామి సంస్థ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎంఎన్ఎస్ ఇండియా) సంస్థ 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో రాష్ట్రంలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను నెలకొల్పుతోంది. దీనికి నేడు అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో కేంద్రమంత్రులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భూమిపూజ చేయనున్నారు.


రూ. 1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటుకానున్న ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అంచనా. 5,465 ఎకరాల్లో మొత్తం రెండు దశల్లో ఈ గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టు సాకారంకానుంది. మొదటి దశలో 7.3 మిలియన్ మెట్రిక్ టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉక్కు ఉత్పత్తిని సాగించే పరిశ్రమకు నేడు బీజం పడుతోంది.

## క్యాప్టివ్ పోర్టుతో మరో 6 వేల ఉద్యోగాలు

స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో అదనంగా 316 ఎకరాల్లో క్యాప్టివ్ పోర్టును కూడా ఏఎంఎన్ఎస్ ఇండియా ఏర్పాటు చేయనుంది. దీనికోసం ప్రత్యేకంగా రూ. 11,198కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో మరో ఆరువేలమందికి ఉద్యోగాలు రానున్నాయి. ఏఎంఎన్ఎస్ ఇండియా ప్లాంట్ ఏర్పాటుతో విశాఖ ఎకనమిక్ రీజియన్ పరిశ్రమల హబ్‌గా రూపుదిద్దుకోనుంది. గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుద్వారా దేశంలో భారీగా పెరిగిన ఉక్కు మార్కెట్‌లో కీలకపాత్ర పోషించే అవకాశం ఏఎంఎన్ఎస్ ఇండియాకు లభించనుంది.

## అన్నివిధాలా రాష్ట్ర ప్రభుత్వ సహకారం

ఈ ప్రాజెక్టు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోంది. స్టీల్ ప్లాంట్‌ను ఎన్‌హెచ్-16తో కలిపేలా 4 లేన్ రహదారి విస్తరణ పనులుచేపట్టింది. కనెక్టివిటీ పెంచడంతోపాటు పరిశ్రమకు అవసరమయ్యే నీరు, విద్యుత్‌వంటి మౌలిక వసతులు శరవేగంగా కల్పిస్తోంది.



## రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చనున్న స్టీల్ ప్లాంట్

నక్కపల్లిలో ప్రతిష్టాత్మక అర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదికపై ఏర్పాట్లు, గ్యాలరీలో సదుపాయాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పనుల పురోగతిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. శంకుస్థాపనకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, స్పీకర్, ఎమ్మెల్యేలు,భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భారీగా జన సమీకరణ జరిగేనేపథ్యంలో ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ శౌర్యమన్ పటేల్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు విస్తృత ఏర్పాట్లు

చందనాడ పంచాయతీ శివారు పాటిమీద గ్రామంలో ఆర్సెలార్ మిట్టల్- నిప్పన్ స్టీల్‌ప్లాంట్ భూమి పూజ, సీఎం బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం జరిగే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరుకానున్నారు. ఇందుకోసం విశాలమైన సభావేదికను సిద్ధం చేశారు. వాహన పార్కింగ్‌కు సుమారు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ప్రతిష్టాత్మకంగా జరిగే కార్యక్రమానికి అధికార యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేసింది. వీఐపీల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో సభకు వచ్చే సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని పోలీస్ అధికారులను హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. ఏర్పాట్లను కలెక్టర్ విజయకృష్ణన్, సీఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సత్యనారాయణరాజు, ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి పర్యవేక్షించారు.

## సీఎం చంద్రబాబు టూర్ షెడ్యూల్

ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్‌ప్లాంట్ భూమి పూజకు హాజరుకానున్నారు. మధ్యా హ్నం 2 గంటలకు గుంటూరు జిల్లా ఉండవల్లి నుంచి ఆయన హెలీకాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 3.30 గంటలకు నక్కపల్లి మండలం చందనాడ గ్రామానికి చేరుకుంటారు. 3.35 గంటలకు అక్కడ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 3.40 గంటలకు పాటిమీద గ్రామంలో స్టీల్‌ప్లాంట్ భూమి పూజ జరిగే స్థలానికి చేరుకుంటారు. 3.55 గంటల వరకు ప్లాంట్ ఏర్పాటు స్థలాన్ని, బ్లూప్రింట్‌లను సీఎం స్వయంగా పరిశీలిస్తారు. సాయంత్రం 5.28 గంటలకు స్టీల్‌ప్లాంట్‌కు భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం 5.30 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి చంద్రనాడ హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 5.40 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి 7.10 గంటలకు విజయ వాడ విమానాశ్రయానికి చేరుకుంటారు.



## ఘనత సాధించిన మోదీకి హృదయపూర్వక అభినందనలు

అమరావతి (చైతన్య రథం): భారతదేశ చరిత్రలోనే అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా దేశ సేవలో రికార్డు నెలకొల్పిన భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "భారతదేశ చరిత్ర లోనే అత్యధిక కాలం దేశానికి అధిపతిగా సేవలందించిన వ్యక్తిగా చారిత్రాత్మక మైలురాయిని సాధించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృదయ పూర్వక అభినందనలు. ఆయన దేశానికి 8,931 రోజుల సేవను పూర్తి చేసుకున్నారు. ఈ అసాధారణ ఘనత మన దేశ ప్రగతి, శ్రేయస్సుపట్ల ఆయనకున్న అంకితభావాన్ని, దూరదృష్టి నాయకత్వాన్ని, అవిశ్రాంత నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. 2047నాటికి వికసిత భారత్ సాధించాలన్న ఆయన దార్శనికత మనందరికీ స్ఫూర్తినిస్తూ, భారతదేశాన్ని ఉజ్వల భవిష్యత్తువైపు నడిపిస్తూనే ఉంది. దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు నడిపిస్తున్న ఆయనకు నిరంతర శక్తి, మంచి ఆరోగ్యం, విజయం కలగాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.



మంత్రి లోకేష్ ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "ప్రధాని నరేంద్ర మోదీ 8,931 రోజుల పదవీకాలం పూర్తిచేసి భారతదేశ చరిత్రలోనే అత్యధిక కాలం ప్రభుత్వాధిపతిగా పనిచేసిన వ్యక్తిగా కొత్త జాతీయ రికార్డు నెలకొల్పారు. ఈ అద్భుతమైన మైలురాయి, ప్రజాసేవకు, దేశ నిర్మాణానికి దశాబ్దాలుగా ఆయన కనబరిచిన అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఆయన అవిశ్రాంత నాయకత్వం, దార్శనికతలో స్పష్టత, భారతదేశ అభివృద్ధిపై ఆయనకున్న దృష్టి దేశవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉంది. ఈ చారిత్రాత్మక ఘనత సాధించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక అభినందనలు" అని పేర్కొన్నారు.

## మరో యువగళం హామీ నెరవేర్చిన మంత్రి లోకేష్

**సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని**

**రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

అమరావతి (చైతన్య రథం): విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకులు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని యువగళం పాదయాత్ర సమయంలో లోకేష్ హామీఇచ్చారు. ఇచ్చిన హామీమేరకు శెట్టిబలిజ సమాజ అభివృద్ధికి విశేషంగా కృషిచేసిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రజా ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీచేసింది. ఏటా మార్చి 23న దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని అన్ని ప్రభుత్వ విభాగాలను ఆదేశించింది. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టిబలిజ సమాజానికి విద్య,ఐక్యత,గౌరవం తీసుకువచ్చిన గొప్ప సామాజిక సంస్కర్తగా గుర్తింపు పొందారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి సమాజంలో విద్య ప్రాముఖ్యతను పెంచారు. 19వ శతాబ్దం తొలినాళ్ల లోనే సమాజం కోసం, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు.

## రాష్ట్ర పండుగగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి

- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత వెల్లడి
- నేడు రాష్ట్రవ్యాప్తంగా జయంత్యుత్సవ నిర్వహణ
- ఇచ్చినమాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు సవిత ధన్యవాదాలు



అమరావతి (చైతన్య రథం): కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈమేరకు ఉత్తర్వులు జారీచేసినట్టు తెలిపారు. శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలని నిర్ణయించడంపై సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్‌కు ఆమె ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆదివారం ప్రకటన విడుదల చేశారు. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి... శెట్టి బలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్తని కొనియాడారు. విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారన్నారు. కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వయోజన విద్యకు కృషి చేసిన మేధావి అని కొనియాడారు. ఆయన చేసిన సేవలను భవిష్యత్తరాలకు తెలియజేయాలన్న లక్ష్యంతో దొమ్మేటి జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని అప్పట్లో మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నారన్నారు. సోమవారం రాజమండ్రిలో దొమ్మేటి వెంటకరెడ్డి రాష్ట్రస్థాయి జయంతిని నిర్వహించనున్నట్లు తెలిపారు. మాట తప్పని నాయకుడంటూ మంత్రి లోకేశ్ పై మంత్రి సవిత ప్రశంసలు కురిపించారు. శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించడంపై ఆ ప్రకటనలో సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

చైతన్యరథం







# విశాఖ చేరుకున్న మంత్రి లోకేష్

విశాఖపట్నం (చైతన్య రథం): రాష్ట్ర విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ ఆదివారం రాత్రి విశాఖపట్టణానికి చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో మంత్రి లోకేష్‌కు ఉత్తరాంధ్ర టీడీపీ నేతల ఘనస్వాగతం పలికారు. సోమవారం అనకాపల్లి సమీపంలోని నక్కపల్లివద్ద దేశంలోనే అతిపెద్ద ఆర్సెలర్ మిట్టల్ -నిప్పాన్ స్టీల్స్ స్టీల్ ప్లాంట్‌కు జరగనున్న శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కుమంత్రి కుమారస్వామితో కలిసి కార్యక్రమానికి హాజరుకానున్న మంత్రి లోకేష్, అంతకుముందు శనివారం ఉదయం విశాఖ టీడీపీ కార్యాలయంలో శెట్టిబలిజ నేత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సభలో పాల్గొంటారు.













చైతన్యరథం

# నూకాంబికను దర్శించుకున్న హోంమంత్రి అనిత



అనకాపల్లి(చైతన్యరథం): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు.. కోర్కెలు తీర్చే కొంగు బంగారం అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయంలో కొత్త అమావాస్య వార్షిక జాతర మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత, అనకా పల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు మంత్రి అనితకు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి తీర్థప్రసాదాలు సమర్పించారు. నెల రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతున్న నూకాలమ్మ అమ్మ వారి జాతరకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుండగా వారి సౌకర్యాల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఈ సందర్భంగా మంత్రి అనిత క్యూ లైన్లో ఉన్న భక్తులతో మాట్లాడి ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు సమర్థ వంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

# స్టీల్ ప్లాంట్‌తో ఉత్తరాంధ్ర దశ మారనుంది

### సీఎం చంద్రబాబుదే ఈ ఘనత - మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



అరకు(చైతన్యరథం): దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించ నుండటం రాష్ట్రానికి గర్వకారణమని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశలో ముందడుగు పడుతుందని పేర్కొన్నారు. సుమారు రూ.1,35,964 కోట్ల భారీ వ్యయంతో నిర్మితమవుతున్న ఈ స్టీల్‌ప్లాంట్ దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌గా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు లక్ష మంది యువతకు ప్రత్యక్ష పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నా యని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్ర అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. విశాఖపట్నం త్వరలోనే వాణిజ్య నగరంగా రూపుది ద్దుకోబోతోంది.. పెట్టుబడులు, పరిశ్రమలు భారీగా రానున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలిపారు.

# నేటి నుంచి కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలు

చిత్తూరు(చైతన్యరథం): చిత్తూరు, కుప్పంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాల్లో సోమవారం నుంచి ప్రవేశ ప్రక్రియ ప్రారంభం కానుంది. చిత్తూరులోని సిల్క్ సెంటర్, కుప్పంలోని ద్రవిడ విశ్వవిద్యాలయంలో కేంద్రీయ విద్యాలయాలను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఈనెల 8వ తేదీ వరకు ప్రవేశాల గడువు ఉండగా, 20నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. రెండు కేంద్రీయ విద్యాలయాల్లో నెలాఖరు నాటికి సదుపాయాల కల్పన పూర్తి కానుంది. ఈ క్రమంలో ఇంగ్లీషు, హిందీ, మ్యాథ్స్, ఎకనామిక్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బయాలజీ,కామర్స్,పీజీటీ, టీజీటీ, ప్రైమరీ టీచర్లు పోస్టులు భర్తీ చేయనున్నారు. పీజీటీ కంప్యూటర్ సైన్స్/ఇన్‌స్ట్రక్టర్,డ్యాన్స్ కోచ్, స్పోర్ట్స్ కోచ్, యోగా ఇన్‌స్ట్రక్టర్, లేడీ స్టాఫ్‌నర్స్, ఎడ్యుకేషన్ కౌన్సిలర్, స్పెషల్ ఎడ్యుకేషన్, తెలుగు, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించనున్నారు.



# సీఎం సభకు విస్తృత ఏర్పాట్లు



- నేడు స్టీల్‌ప్లాంట్ భూమి పూజ, సభ
- పాటిమీద గ్రామంలో సిద్ధమైన వేదిక
- వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయింపు

నక్కపల్లి(చైతన్యరథం): మండలంలోని చందనాడ పంచాయతీ శివారుపాటిమీద గ్రామంలో ఆర్సెలార్ మిట్టల్ - నిప్పన్ స్టీల్‌ప్లాంట్ భూమి పూజ, సీఎం బహిరంగ సభకుఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరుకాను న్నారు. ఇందు కోసం విశాలమైన సభా వేదికను సిద్ధం చేశారు. సభా వేదిక ముందు వీఐపీలు కూర్చోవడానికి కొత్త సోఫా సెట్లను సిద్ధం చేశారు. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రుల కోసం ప్రత్యేక గ్యాలరీ లను సభావేదిక పక్కన ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్ కోసం సుమారు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ప్రతిష్ఠా త్మకంగా జరిగే ఈ కార్యక్రమానికి అధికార యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేసింది. వీఐపీల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో సభకు వచ్చే సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని పోలీస్ అధికారులను హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. ఏర్పాట్లను కలెక్టర్ విజయకృష్ణన్, సీఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సత్యనారాయణరాజు, ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి పర్యవేక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు, వీఐపీలు, ప్రజలు వచ్చే మార్గాలు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హోం మంత్రి అనితకు ఎస్పీ తుహిన్ సిన్హా వివరించారు. ట్రాఫిక్ నియంత్రణ కూడా పక్కాగా చేయాలని, ఎవరికీ ఇబ్బందులు కలగకూడదని ఆదేశించారు. హెలీప్యాడ్, సభావేదిక పరిసరాలను హోం మంత్రి అనిత, కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు.

## సీఎం చంద్రబాబు టూర్ షెడ్యూల్

ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్‌ప్లాంట్ భూమి పూజకు హాజరుకానున్నారు. మధ్యా హ్నం 2 గంటలకు గుంటూరు జిల్లా ఉండవల్లి నుంచి ఆయన హెలీకాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 3.30 గంటలకు నక్కపల్లి మండలం చందనాడ గ్రామానికి చేరుకుంటారు. 3.35 గంటలకు అక్కడ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 3.40 గంటలకు పాటిమీద గ్రామంలో స్టీల్‌ప్లాంట్ భూమి పూజ జరిగే స్థలానికి చేరుకుంటారు. 3.55 గంటల వరకు ప్లాంట్ ఏర్పాటు స్థలాన్ని, బ్లూప్రింట్‌లను సీఎం స్వయంగా పరిశీలిస్తారు. సాయంత్రం 5.28 గంటలకు స్టీల్‌ప్లాంట్‌కు భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం 5.30 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి చంద్రనాడ హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 5.40 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి 7.10గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు.

# కూచిపూడికి పూర్వవైభవం

- శిక్షణ పునరుద్ధరణకు కసరత్తు
- 2017లోనే ప్రారంభించిన టీడీపీ
- వైసీపీ ప్రభుత్వంలో నిలిపివేత



అమరావతి(చైతన్యరథం): ప్రపంచవ్యాప్తంగా మన్ననలు పొంది న కృష్ణా జిల్లా కూచిపూడి గ్రామంలో పుట్టిన కూచిపూడి నాట్యం తెలుగు ప్రజల గుండె చప్పుడు. ఎందరో ఔత్సాహికులు ఈ నృత్యాన్ని నేర్చుకుని దేశ, విదేశాల్లో ప్రదర్శనలిచ్చి మన్ననలు పొందారు. ఉరుకుల పరుగుల జీవితం, వినోద ప్రపంచంలో విస్తృత మార్పులు, ఆధునిక పోకడల ఫలితంగా కూచిపూడి ని చూసి అనందించేవారు. నేర్చుకునే వారు, నేర్పించేవారు కూడా. క్రమంగా తగ్గుతున్నారు. తెలుగువారి సొత్తయిన ఈ అపురూప కళారూపాన్ని కాపాడు కోవడంతో పాటు భావితరాలకు దాన్ని అందించాల్సిన బాధ్యతను గుర్తించిన తెదేపా ప్రభుత్వం కూచిపూడి శిక్షణ పథకాన్ని 2017లో ప్రారంభించింది. తద్వారా నాట్య గురు వులకు ఆదాయం కల్పించింది. వారికి కొంతమేరకైనా ఉపయో గపడింది. విద్యాశాఖ భాగస్వా మ్యంతో రాష్ట్రవ్యాప్తంగా 255పాఠశాల ల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. 191మంది కూచిపూడి నాట్య గురువు లు సుమారు 47,750మంది విద్యార్థు లకు శిక్షణ ఇచ్చారు.

ఎంపిక చేసిన ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలల్లో వారానికి గంట చొప్పున తరగతులు జరిగేవి. ఒక్కో ఉపాధ్యాయుడికి ఐదేసి చొప్పున పాఠశాలలు కేటాయించారు. నెలకు రూ.12 వేలు చొప్పున గౌరవవేతనం ఇచ్చేవారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం స్థానికంగా నిర్వహించే కార్యక్రమాల్లో ప్రదర్శనలు ఇచ్చే అవకాశం కల్పించి, ప్రోత్సహించారు.

### జగన్ వచ్చాక నిలిపివేత.. రోడ్డున పడ్డ ఉపాధ్యాయులు

రెండేళ్లు సాగిన పథకాన్ని 2019లో వైకాపా ప్రభుత్వం నిలిపేసింది. దీంతో 101 మంది ఉపాధ్యాయులు ఉపాధి కోల్పోయారు. నేర్పించేవారు లేక విద్యార్థులూ నాట్యాన్ని వదిలేశారు. ప్రస్తుతం స్వల్ప మార్పులతో ఈ పథకాన్ని పునరుద్ధరించడానికి సాంస్కృతిక శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఎక్స్‌ట్రా కరి క్యులర్ యాక్టివిటీస్ భాగంగా నోబ్యాగ్ డే రోజు నాట్యాన్ని నేర్పించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనుంది. గతంతో పోలిస్తే ఉపాధ్యాయుల సంఖ్య పెంచి వారికి ఆదాయం కల్పించనున్నారు. శిక్షణ తీసుకునే విద్యార్థులతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇప్పించేందుకు సహకారం అందిస్తారు. నాట్యానికి సంబంధించిన కోర్సులు చేసేలా వారిని ప్రోత్సహిస్తారు.

# చేనేత వస్త్రాలు కొని నేతన్నకు అండగా ఉందాం

- మన కళాకారుల కుటుంబాలకు చేయూతనిద్దాం
- బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ మంత్రి ఎస్.సవిత
- జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన సందర్శన
- నాలుగురోజుల్లో రూ.47 లక్షల సరుకు అమ్మకాలు



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలోని చేనేత కళాకారుల అభివృద్ధి, సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. స్థానిక శేషసాయి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న గాంధీ బునకర్ మేళా (జాతీయ చేనేత వస్త్రప్రదర్శన)-2026ను ఆదివారం సాయంత్రం ఆమె సందర్శించారు. చంద్రబాబు ఇచ్చిన హామీల మేరకు చేనేతరంగానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమకార్యక్రమాలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా సచివాలయం, తిరుమల బ్రహ్మోత్సవాల సమయంలో చేనేతవస్త్రాల ప్రదర్శనలు ఏర్పాటు చేసి కళాకారుల ఉత్పత్తులకు ప్రోత్సహించిన విషయాన్ని గుర్తుచేశారు. చేనేతరంగ అభివృద్ధికోసం ముడిసరుకులపై సబ్సిడీ,నెట్ ఫండ్ అందజేస్తూ ఆధునిక డిజైన్లపై శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. పనిముట్ల కొనుగోలుకు 90శాతం వరకు సబ్సిడీ కల్పించడం ద్వారా కార్మికుల ఉత్పాదకతను పెంచు తున్నామన్నారు. 'వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్'పథకం కింద రాష్ట్రానికి వచ్చిన 10అవార్డులలో 4అవార్డులు చేనేత రంగానికే దక్కడం విశేషం అన్నారు. ఎన్నికల హామీ మేరకు 50ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు నెలకు రూ.4,000 పెన్షన్ అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 1 నుంచి చేనేతలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నారా భువనేశ్వరి, లోకేష్ సతీమణి బ్రాహ్మణి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేనేత వస్త్రాలను ధరిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ ప్రతి పండుగకు చేనేత వస్త్రాలను కొనుగోలుచేసి కళాకారులకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఈ ప్రదర్శనలో దాదాపు రూ.47,35,000అమ్మకాలుపైగా మార్చి 18 నుంచి జరిగాయని, త్వరలో అమ్మకాలు రూ.4కోట్లకు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. నగర ప్రజలు మరింతగా ఈ ప్రదర్శనను ఆదరించాలని, మార్చి 31 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ గద్దె అనురాధ, జాయింట్ డైరెక్టర్ గుత్తు రాజారావు, తదతరులు పాల్గొన్నారు.

## రూ.5వేల కోట్లతో బీచ్ కారిడార్



- సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధమవుతోంది
- సీఐఐ సదస్సులో కేంద్రమంత్రి కె.రామ్మోహన్‌నాయుడు

విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖపట్నం నుంచి భోగాపురంవరకు రూ.5 వేల కోట్లతో బీచ్ కారిడార్‌ను నిర్మించనున్నట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారవుతున్నదన్నారు. విశాఖపట్నం రైల్వే జోన్ ఆపరేషన్లు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. జోన్‌కు అవసరమైన 54ఎకరాల భూమి ఇవ్వడానికి వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందని, కూటమి ప్రభుత్వం వచ్చాకే భూములు ఇచ్చామని, జీఎంను నియమించామని, తాత్కాలిక భవనం కేటాయించామని, సిబ్బంది నియామకానికి కూడా చర్యలు చేపడుతున్నామన్నారు. అయితే కొత్త జోన్‌లో వాల్తేరు డివిజన్ విశాఖపట్నండివిజన్‌గా మారుతుందని, కొత్తగా ఒడిశాలో రాయగడ డివిజన్ వస్తోందన్నారు. వీటికి సంబంధించిన సరిహద్దు అంశాలపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయన్నారు. సరకు రవాణాకు ఉద్దేశించిన కేకే లైన్‌ను ఏపీలో ఉంచాలని కోరుతున్నారని, అయితే అది సరకు రవాణాకు సంబంధించిన లైన్ కాబట్టి విడగొట్టకుండా ఒకటిగా ఉంచాలని రైల్వే శాఖ భావిస్తోందన్నారు.

## రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చనున్న స్టీల్ ప్లాంట్

- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- నక్కపల్లిలో శంకుస్థాపన ఏర్పాట్ల పరిశీలన



అనకాపల్లి(చైతన్యరథం): అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ప్రతి ష్టాత్మక అర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వేదికపై ఏర్పాట్లు, గ్యాలరీలో సదుపాయాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పనుల పురోగతిని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, భద్రతా ఏర్పాట్లపై వివరించారు. శంకు స్థాపనకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, స్పీకర్, ఎమ్మెల్యేలు, భారీసంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భారీగా జన సమీకరణ జరిగే నేపథ్యంలో ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేష్,ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, సీఎం టూర్ కోఆర్డినేటర్ సత్యనారాయణరాజు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు,జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జేసీ శౌర్యమన్ పటేల్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

### అధికారికంగా దొమ్మేటి జయంతి హర్షణీయం

శెట్టిబలిజ పితామహుడు కీ.శే.దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం ఏర్పాటు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహణ అభినందనీయమని కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. యువగళం పాద యాత్రలో చేసిన వినతిని పరిగణలోకి తీసుకోవడం హర్షణీయం.

మార్చి 23నరాష్ట్ర పండుగగా నిర్వహించాలని జీవో నెం.629 జారీ చేసి బీసీల ఆకాంక్షలను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కీ.శే. దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అన్ని శాఖలు, జిల్లాల కలెక్టర్లు, అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ఆనందంగా ఉందన్నారు. వెంకటరెడ్డి ఆశయాలను భావితరాలకు వివరించి స్ఫూర్తి నింపుతామని తెలిపారు.

## చంద్రబాబు గైడెన్స్‌లో అభివృద్ధి వేగం

- కూటమి నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం(చైతన్యరథం): గాజువాక టీడీపీ కార్యాలయంలో జరిగిన మహాకూటమి నేతల ఆత్మీయ సమ్మేళనంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. కూటమిని బలోపేతం చేయడం, ప్రజల ఫిర్యాదులను పరిష్కరిం చడం, అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంపై విస్తృతమైన చర్చించారు. సభను ఉద్దేశించి పల్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ ఎజెండాను అట్టడు గు స్థాయికి తీసుకెళ్లేందుకు అన్ని కూటమి భాగస్వాముల మధ్య సమర్థవంతమైన సమన్వయం తప్పనిసరి అని నొక్కి చెప్పారు. చురుగ్గా వ్యవహరించాలని, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించా లని కోరారు. ప్రజలతో సన్నిహితంగా ఉండేందుకు ఔట్ రీచ్, సేవా ఆధారిత కార్యక్రమాలను విస్తరించాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం, పారిశ్రామిక వృద్ధిని పెంపొందించడంలో ప్రభుత్వ విధానాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు.



# రాష్ట్రంలో ప్రతిరోజూ పండుగే..



- అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళుతున్న ప్రభుత్వం
- ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యం
- బీసీ రక్షణ చట్టం తుది ముసాయిదా సిద్ధం
- జగన్ హయాంలో బీసీల హక్కులు భూ స్థాపితం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ధ్వజం
- నూజివీడులో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ
- పాల్గొన్న మరో మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు/ఏలూరు(చైతన్యరథం): సీఎం చంద్రబాబు నేతృత్వం లో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్ర మాలతో దూసుకెళుతోందని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వెలిబుచ్చారు. ఎంఎస్ ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. వడ్డెర్లను ఎస్టీల్లో చేర్చే విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడులో ఆదివారం జరిగిన స్వాతం త్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి ఆమె పాల్గొన్నారు. బ్రిటీషర్ల దాష్టీకాలను ఎదిరించి మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన యోధుడు వడ్డే ఓబన్న. ఆయన చేసిన పోరాటాన్ని ముందు తరాలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు. దీనిలో భాగంగా ఓబన్న జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగ గా నిర్వహించాలని శాశ్వత జీవో జారీచేశారని వివరించారు. గత సంవత్సరం గుంటూరు, ఈ ఏడాది అనంతపురంలో ఓబన్న జయంతిని అధికారికంగా జరుపుకున్నామన్నారు. నూజివీడులో వడ్డే ఓబన్న విగ్రహం ఆవిష్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. బీసీలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన ఘనత టీడీపీదే. బీసీ రక్షణ చట్టం తుది ముసాయిదా సిద్ధమైందని, త్వరలోనే ఈ చట్టాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రం లో ప్రతి నియోజక వర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, వాటిలో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నామని వెల్లడిం చారు. జగన్ హయాంలో బీసీల హక్కులు భూ స్థాపితమయ్యా యని అన్నారు. అనంతరం మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి స్వాతంత్ర సమర యోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఈశ్వరరావు, డైరెక్టర్లు, ఉమ్మడి కృష్ణా జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘ ప్రతినిధులు, కూటమి నాయ కులు, కార్యకర్తలు, వడ్డెర సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నందివర్గంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ ప్రారంభం

## రూ.30 లక్షలతో సీసీ రోడ్డు

## పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లె(చైతన్యరథం): నియోజక వర్గంలోని నందివర్గంలో రూ.75 లక్షలతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు. నంది వర్గంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను నిర్మించారు. అనంతరం నందివర్గంలోని ఎస్సీ కాలనీలో రూ.30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా నందివర్గం గ్రామానికి విచ్చేసిన మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలతో మమేకమవుతూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ఉత్తరాంధ్రకు మరో మణిహారం ఆర్సెలార్ మిట్టల్

- 20 నెలల్లో చంద్రబాబు చేసి చూపించారు
- గత వైసీపీ పాలనలో ఉత్తుత్తి ఆంధ్రగా మార్చారు
- సమాజం, కుటుంబంపైనా జగన్‌రెడ్డికి కనికరం లేదు
- ఆయనతో పాటు సైకో బ్యాచ్‌ను బహిష్కరించాలి
- ఆడబిడ్డలకు టీడీపీ అండగా ఉంటుంది
- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



మంగళగిరి(చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను 'ఉత్తుత్తి ఆంధ్ర'గా మార్చి విధ్వంసానికి గురిచేశారు.. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. కేవలం రెండేళ్లు కూడా పూర్తికాకముందే ఉత్తరాం ధ్రను పారిశ్రామిక హబ్‌గా మార్చేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందని హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చేలా దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం శంకుస్థాపన చేయబోతున్నారు. దాదాపు రూ.1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును 2029 కల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ఉంది. ఈ ఒక్క పరిశ్రమ ద్వారానే దాదాపు లక్ష మందికి పైగా నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించ నున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ఏడాది జూన్ నాటికి ప్రారంభం కాబోతోంది. స్టీల్ ప్లాంట్, ఎయిర్‌పోర్ట్.. ఈ రెండు ప్రాజెక్టులు ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెండు కళ్ల వంటివి. ఇవి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. జగన్ మోహన్‌రెడ్డి హయాంలో ఉత్తరాంధ్ర వనరులను దోచుకున్నారు తప్ప ఇక్కడి యువతకు ఉపాధి కల్పించాలనే ఆలోచన చేయలేదని మండిపడ్డారు. కన్నతల్లిని, తోబుట్టువును కూడా గౌరవించలేని వ్యక్తికి సమాజంలో ఉండే అర్హత లేదని ధ్వజమెత్తారు. లోకంలో ఏ బిడ్డ అయినా అమ్మను దైవంగా భావిస్తాడు. కానీ జగన్ తన స్వార్థం కోసం కన్నతల్లి విజయమ్మనే కోర్టులకు ఈడ్చి ఆమెను మానసిక వేదనకు గురి చేస్తున్నారు. పేటీఎం బ్యాచ్‌తో ఆమెపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టించడం అత్యంత హేయమైన చర్య. జగన్‌కు అటు దైవభక్తి లేదు.. ఇటు మాతృభక్తి లేదు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తుంటే.. పరిశ్రమలు రాకుండా కుట్రతో జగన్ విషప్రచారం చేస్తున్నారు. కుటుంబ బాధ్యత, సామాజిక స్పృహ లేని ఇలాంటి సైకో మనస్తత్వం ఉన్న వ్యక్తులను సమా జం నుంచి సంఘ బహిష్కరణ చేయాలి. తప్పుడు సమాచారం తో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న జగన్‌కి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజలారా గత ఐదేళ్ల దోపిడీని, ప్రస్తుత కుట్రలను గమనించి చైతన్యవంతులు కావాలని సూచించారు. వ్యవస్థలను నాశనం చేసిన ఆయన తీరు వల్ల జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ పరువు పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ అపవిత్రత నుంచి..సొంత కుటుంబసభ్యుల పట్ల ఆయన ప్రవర్తిస్తున్న తీరు వరకు ఢిల్లీలో అందరూ ఛీత్కరించుకుంటున్నారని పేర్కొన్నారు. సొంత తల్లిని, చెల్లిని ఇంటి నుంచి బయటకు గెంటివేసి సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టించడం ఏ రకమైన రాజకీయం? దీనిని 'మా ఇంటి వ్యవహారం' అని జగన్ తప్పించుకోలేరు. ఇది రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ మనోభావాలకు సంబంధించిన అంశం. సొంత కుటుంబంలోని మహిళలకే రక్షణ ఇవ్వలేని వ్యక్తి, రేపు రాష్ట్ర మహిళలకు ఏం భరోసా ఇస్తారు? అని ప్రశ్నించారు. మీ కుటుంబ గొడవలకు, మీ పేటీఎం బ్యాచ్ చేసే తప్పుడు పోస్టుల కు చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి ఏం సంబంధం? అధికారం కోసం జగన్ గతంలో ఎలా సానుభూతి పొందారో, నేడు ఎలా వ్యవహరిస్తున్నారో వివరిస్తూ యువత సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు విడుదల చేశారు. ఆ వీడియోలు చూస్తే ఆయన వ్యక్తిత్వం ఎంత దారుణమో అర్థమవుతుంది. భావితరాల భవిష్యత్తు కోసం, రాష్ట్ర సంపద సృష్టించడం కోసం చంద్రబాబు పడుతున్న తపనకు ప్రజలంతా మద్దతుగా నిల వాలి. అభివృద్ధిని అడ్డుకోవాలని జగన్ చేస్తున్న కుట్రలను మనందరం కలిసి భగ్నం చేయాలి. ఇలాంటి వ్యక్తులను, వారికి మద్దతు ఇచ్చే నాయకులను ప్రజలు సామాజికంగా బహిష్కరిం చాలని పిలుపునిచ్చారు.

# శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటికి రాష్ట్ర గౌరవం

- జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఉత్తర్వులు
- సీఎం చంద్రబాబుకు సంఘాల కృతజ్ఞతలు



రామచంద్రపురం(చైతన్యరథం): ప్రముఖ సంఘసంస్కర్త, శెట్టిబలిజ జాతిపిత మహుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని ప్రతి సంవత్సరం మార్చి 23న రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఆర్.టి. నెం.629 ద్వారా అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం శెట్టిబలిజ సమాజానికి గర్వకారణమని యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మరో హామీ నేడు అమలు కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కూట మి ప్రభుత్వం అన్ని శాఖలు, జిల్లాల కలెక్టర్లు, అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. దొమ్మేటి వెంకటరెడ్డి గారి సేవలను రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా మంత్రి సుభాష్ నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా కృషి చేయడం వల్లే ఈ నిర్ణయం సాధ్యమైందని సంఘాల నాయకులు తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో పాటు శెట్టిబలిజ సంఘాలు హృదయ పూర్వక కృతజ్ఞత లు తెలిపారు. దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం ద్వారా ఆయన సేవలు, ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా ఘనం గా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

**నీరు జీవనాధారం - ప్రతి నీటిబొట్టును సంరక్షిద్దాం**

వరల్డ్ వాటర్ డే సందర్భంగా ప్రజలకు మంత్రి వాసంశెట్టి సుభాష్ సందేశమిచ్చారు. నీరు మనిషి జీవనానికి ప్రాణాధారమని, నీరు లేకుండా జీవనం అసాధ్యమని పేర్కొన్నారు. అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలకు పలు సూచనలు చేశారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణను తమ బాధ్యతగా తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ వరల్డ్ వాటర్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ నీటిని సంరక్షించేందుకు సంకల్పం చేయాలని పిలుపునిచ్చారు.

# లారీ ఓనర్స్‌కు మేలు చేసేది టీడీపీ ప్రభుత్వమే

- గ్రీన్ ట్యాక్స్ తగ్గించి హామీ నెరవేర్చాం
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

కొండపి(చైతన్యరథం): అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి సూచించారు. టంగుటూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా లారీ యజ మానులు, పొగాకు కంపెనీ యజమానులు, కలప వ్యాపారులతో టంగుటూరులోని ఓ ఫంక్షన్ హాలులో ఆదివారం సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి స్వామి ప్రసంగించారు. లారీ ఓనర్లు న్యాయబద్ధంగా కష్టమర్లకు ఇబ్బందులు లేకుండా రవాణా సాగించాలని సూచించారు. జిల్లా అంతట రవాణా ధరలు ఒకే విధంగా ఉండేలా చూడాలని చెప్పారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు గ్రీన్ టాక్స్ తగ్గింపు చేస్తామని ఇచ్చిన హామీనీ నెరవేర్చామని



అన్నారు. జిల్లాలో ఏర్పాటు కానున్న పరిశ్రమల ద్వారా అసోసియేషన్‌కు రవాణా రంగం ద్వారా లాభాలు పొందడానికి అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో రహదారులపై రోడ్డు ప్రమాదాలను నివా రించేందుకు బ్లాక్ స్పాట్లను ప్రతి జిల్లాలో గుర్తించినట్లు చెప్పారు.

రహదారుల్లో రక్షణ చర్యలు చేపట్టేందుకు ప్రతి జిల్లాకు రూ.కోటి నిధులను ముఖ్యమంత్రి ఇవ్వనున్నట్లు తెలిపారు. టంగుటూరు టోల్ పన్ను రాయితీపై అసోసియేషన్ నిర్వాహకులు అర్జీ సమర్పించాలని, విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వానికి లేఖ పంపిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బ్యాటరీ వాహనాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుందని బ్యాటరీ వాహ నాలపై రాయితీ కల్పిస్తున్నట్లు, దీనిని లారీ ఓనర్స్ అసోసియేషన్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిగురుపాటి గిరి,ఒంగోలు, కందుకూరు, టంగుటూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కల్లూరి అంజిబాబు, కంచర్ల మాధవరావు, కొత్త నాగేశ్వరరావు, సూదనగుంట శ్రీనివాసరావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

---

### 22ఏ నిషేధిత జాబితా నుంచి

## ఏపీఐఐసీ భూముల తొలగింపు

### పరిశ్రమల అభివృద్ధికి కీలక నిర్ణయం

అమరావతి(చైతన్యరథం): పరిశ్రమల అభివృద్ధికి ఊతమిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరిశ్రమల ఏర్పాటు కోసం ఏపీఐఐసీ ద్వారా భూముల కేటాయింపుల్లో అడ్డంకిగా మారిన 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న ఏపీఐఐసీ భూములను ఆ జాబితా నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రజలకు పరిహారం చెల్లించిన అనంతరం ఏపీఐఐసీ చేతిలోని ప్రభుత్వ భూములు, డీకేటీ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఎలాంటి అభ్యంతరాలు లేని 70 వేల ఎకరాలను 22 ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి అనుమతించింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఏపీఐఐసీ ఆధీనంలో ఉన్న మొత్తం 51,603.46 ఎకరాల భూముల మ్యుటేషన్‌కు అనుమతించింది. రెవెన్యూ రికార్డులు లేదా వెబ్ ల్యాండ్‌లో ఏపీఐఐసీ పేరు మీద భూములను మార్చేలా తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. సబ్ రిజిస్ట్రార్ల ద్వారా నిషేధిత జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్యాశాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

---

# నేటి నుంచి ఇంటర్ మూల్యాంకనం

## ఏర్పాట్లు పూర్తిచేసిన ప్రభుత్వం

అమరావతి(చైతన్యరథం): ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసా గుతున్నాయి. మార్చి 25వ తేదీతో ఇవి ముగియనున్నాయి. ఈ ఇంటర్మీడియట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం నుంచి ప్రారంభించనున్నారు. అందుకోసం ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ రెండో వారంలో వెలువరించేందుకు కసరత్తు చేస్తున్నట్లు ఇంటర్మీ డియట్ విద్యా మండలి కార్యదర్శి రంజిత్ బాషా వెల్లడించారు. ఇప్పటికే ఇంటర్మీడియట్ ప్రధాన పరీక్షలన్నీ మార్చి 18వ తేదీతోనే ముగిశాయని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో మార్చి 23 నుంచి జవాబు పత్రాల మూల్యాంకనం చేపట్టనున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25 జిల్లా కేంద్రాల్లో ఈ మూల్యాంకనం కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో లెక్చరర్‌కు ఉదయం 15, మధ్యాహ్నం 15 జవాబు పత్రాలను మూల్యాంకనానికి ఇస్తారు. ఈ మూల్యాంకనం చేసే జూనియర్ లెక్చరర్లకు విద్యాశాఖ ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మూల్యాంకనం చేసేటప్పుడు చేతిరాత బాగాలేదనే కారణంతో విద్యార్థుల మార్కులు తగ్గించొద్దని జారీ చేసిన మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. విద్యార్థులు రాసిన సమాధానాల ఆధారంగానే



మూల్యాంకనం చేయాలని సూచించింది. జవాబు పత్రంలోని సమాధానాలు పూర్తిగా చదవకుండా మార్కులు ఇవ్వవద్దంది. మూల్యాంకనం పూర్తయిన తిరిగి పరిశీలించి.. మార్కులు స్పష్టంగా వేయాలని సూచించింది. ఈ మూల్యాంకనంలో పొరపాట్లు చేసే భారీగా జరిమానాలు ఉంటాయని హెచ్చరించింది. పేపరు మూల్యాంకనం చేసిన వారు పొరపాట్లు చేస్తే.. రూ.3 వేలు నుంచి రూ.7,500 వరకూ, పరిశీలించిన వారికి రూ.2 వేలు నుంచి రూ.3,750 వరకు జరిమానాలు విధిస్తామని తెలిపింది.

మార్కుల్లో భారీ వ్యత్యాసం వస్తే మూల్యాంకనం నుంచి డీబార్ చేస్తామని ఇంటర్మీ డియట్ బోర్డు ఉన్నతాధికారులు హెచ్చరించారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభ మయ్యాయి. ఇంటర్ ఫస్ట్, సెకండియర్ పరీక్షలకు మొత్తం 10,57,312 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.

---

# కృష్ణా వర్సిటీకి మంచి రోజులు

- నూతన రిజిస్ట్రార్ నియామకానికి పచ్చజెండా
- అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది భర్తీకి నిర్ణయం
- త్వరలో వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కొత్త కమిటీ (ఈసీ)
- ఆ తర్వాత సుమారు 100 పోస్టుల భర్తీ
- యూనివర్సిటీకి రూసా నిధులు మంజూరు
- ఇంకా పలు అభివృద్ధి పనులకు ఊతం

అమరావతి(చైతన్యరథం): కృష్ణా యూనివర్సిటీలో పరిపాలనా పరమైన కీలక అంశాలపై నిర్ణయం తీసుకునేందుకు యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీలో చర్చించాల్సి ఉంటుంది. ఇప్పుడున్న ఈసీ సభ్యుల నియామకం వైసీపీ హయాంలో జరిగింది.. ఈ ఏడాది ఆగస్టు వరకు ఆ కమిటీ పదవీకాలం ఉంటుంది. కాగా, వర్సిటీల్లో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఈ పోస్టుల నియామకానికి సంబంధించి ఈసీలో చర్చించాలి. ఎన్ని పోస్టులు భర్తీ చేయాల్సి ఉంటుందో నిర్ణయించి ప్రభుత్వానికి నివేదిక పంపాలి. మే 15న నోటిఫికేషన్ విడుదల కానుందని తెలుస్తోంది. ఈలోగానే ఈసీ సభ్యులతో సమావేశం నిర్వహించి యూనివర్సిటీలో ఎంతమంది అధ్యాపకు లు, అధ్యాపకేతర సిబ్బందిని నియమించాలనే అంశంపై తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఈసీ సభ్యులను ఈనెల 25 నాటికి తొలగించి నూతన సభ్యుల నియామకం చేపట్టవచ్చని వర్సిటీ అధికారులు చెబుతున్నారు. అనంతరం మొత్తం 80–100 మంది అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి సంబంధించిన పోస్టులు భర్తీ చేసే అవకాశాలున్నట్లు సమాచారం. అయితే కాంట్రాక్టు పద్ధతిపై పదిహేనేళ్లు పైబడి పనిచేస్తున్న అధ్యాపకులకు ఈ నూతన నియామకాల్లో ప్రాధాన్యత ఇస్తారా, లేదా అనే అంశంపైనా చర్చ జరుగుతోంది. పూర్తిస్థాయి లో నియామకాలు జరిగితే వివిధ పీజీ కోర్సుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుంది.

### వారంరోజుల్లో రిజిస్ట్రార్ నియామకంపై స్పష్టత

కృష్ణా యూనివర్సిటీ ఏర్పడి 18 ఏళ్లు అయ్యింది. దీర్ఘకాలం పాటు బయటి వర్సిటీల్లో పనిచేసే అధ్యాపకులనే రిజిస్ట్రార్లుగా నియమిస్తూ వచ్చారు. స్థానికంగా యూనివర్సిటీలో పనిచేసే అధ్యా పకులను ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్లుగానే నియమించారు. ప్రస్తుతం 14 నెలలుగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ కొనసాగుతున్నారు. కొత్త రిజిస్ట్రార్ నియామకం ప్రభుత్వం నియమించవచ్చని అధ్యాపకులు చెబుతు న్నారు. వారం వ్యవధిలోనే రిజిస్ట్రార్ నియామకంపై స్పష్టత వస్తుం దని అంటున్నారు. కృష్ణా యూనివర్సిటీ అభివృద్ధి కోసం గతంలో వీసీగా పని చేసిన జ్ఞానమణి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టేందుకు కృషి చేశారు.

దీంతో రూసా నిధులు రూ.20 కోట్లు మంజూరైనట్లు యూనివర్సిటీ అధ్యాపకులు చెబుతున్నారు. బాలుర, బాలికల వసతిగృహాలు, ఇంజనీరింగ్ కళాశాల భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విజయవాడలో కృష్ణా వర్సిటీ పీజీ సెంటరును ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉంది. అధ్యాపకుల నియామకం జరిగి తే అందుబాటులో ఉన్న ఫ్యాకల్టీని దృష్టిలో పెట్టుకుని వివిధ కోర్సుల్లో విద్యార్థులు చేరే అవకాశం ఉంది.

చైతన్యరథం

# ఆర్సెలార్‌తో అభివృద్ధిలో కూటమి ముందడుగు

## అనకాపల్లిలో జరగనున్న శంకుస్థాపనకు తరలిరావాలని ఎమ్మెల్యే విజయలక్ష్మీ గజపతిరాజు పిలుపు



విజయనగరం (చైతన్యరథం): శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పట్టణంలని 39వ డివిజన్ కుసుమగజపతి నగర్ లో ఇంటింటికీ వెళ్లి ఈ నెల 23వ తేదీన అనకాపల్లిలో శంకుస్థాపన జరగనున్న "ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్" గురించి ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదితి గజపతి రాజు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా యువత భవిష్యత్తుకు పెద్దపీట వేస్తూ రాష్ట్రానికి అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ సంయుక్త ప్రాజెక్టు, దేశంలోనే అతిపెద్ద "ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్" కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం అనకాపల్లి జిల్లాలో శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. ఈ స్టీల్ ప్లాంట్ వల్ల యువతకు, కార్మికులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు రానున్నాయని అన్నారు. రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ తీసుకువచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీ ద్వారా టీసీఎస్‌తో మొదలుకొని, గూగుల్, కాగ్నిజెంట్ వంటి అనేక కంపెనీలు వచ్చాయని వివరించారు. రాష్ట్రం ఒకవైపు పెట్టుబడులు, అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో ముందుకు వెళుతుందని, జూన్ నెలలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కూడా ప్రారంభం కానుందన్నారు. దానికి అనుగుణంగా మెయింటెనెన్స్ రిపేర్ ఓవర్‌హాల్ ప్లాంటు ఏర్పాటు అవుతుందని తెలిపారు. మాన్సాస్ చైర్మన్, గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు 136 ఎకరాలు స్థలాన్ని ఇవ్వడం జరిగిందని, ఏవియేషన్ రంగంలో మన తెలుగు వారు 25 శాతం పైగా ఉండాలనే నారా చంద్రబాబు నాయుడు, పూసపాటి అశోక్ గజపతి రాజు కోరిక అని ఈ సందర్భంగా తెలిపారు. నిత్యం రాష్ట్రాభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని కాంక్షించే ఈ ప్రభుత్వానికి ప్రజలు బలం చేకూర్చాలని ఆమె పిలుపునిచ్చారు.



# సోషల్ మీడియా మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు పిలుపు

విశాఖపట్టణం (చైతన్యరథం): ఉత్తర నియోజకవర్గం ద్వారకానగర్ లోని బీవీకే కళాశాలలో ఆదివారం పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు శిక్షణలో చెప్పే అంశాలను శ్రద్ధగా అవగాహన చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో పెరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీలోని నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరచుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిత్రపటాల ప్రదర్శన, స్టాళ్లను ప్రారంభించారు. పార్టీ గొప్పతనాన్ని ప్రతిబింబించే ఫొటోలతో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ కార్యకర్తలను విశేషం గా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, బుద్ద లక్ష్మీనారాయణ, సుహాసిని ఆనంద్, విజయనంద్ రెడ్డి, కేశవ కాంత్, సురేష్ బాబు, పుట్ట గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర స్వరూపం మార్చే ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్

## విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం వెల్లడి



విశాఖ పట్నం (చైతన్యరథం): అనకాపల్లిలో 1.35 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో నెలకొల్పనున్న స్టీల్ ప్లాంట్ వల్ల ఉత్తరాంధ్ర రూపురేఖలే మారి పోతుందని విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం పేర్కొన్నారు. ఆదివారం ఆయన విశాఖ తూర్పు నియోజక వర్గం లోని 18వ వార్డు ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్లి ఈ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ పై కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం కొలువు దీరిన తరువాత ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం మంత్రి నారా లోకేష్ తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. నారా లోకేష్ చొరవ వల్లే అనకాపల్లిలో 2200 ఎకరాల విస్తీర్ణంలో ఒక లక్షా 35వేల కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో దేశంలోనే అతి పెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కాబోతుం దన్నారు. దీని స్థాపన వల్ల 55వేల మందికి ప్రత్యక్షంగానూ, మరి కొన్ని వేల మందికి పరోక్షంగానూ ఉపాధి దొరుకుతుందన్నారు. దీన్ని 2029వ సంవత్సరం కల్లా పూర్తి చేసి వినియోగంలోకి తెస్తారన్నారు. ఇది కాకుండా 1234 కోట్ల రూపాయల పెట్టుబడితో ఎర్త్ మూవర్స్ సంస్థ, 784 కోట్ల రూపాయల పెట్టుబడితో రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఉత్తరాంధ్రలో నెలకొల్పుతుం దన్నారు. గ్రీన్ హైడ్రోజన్ సిటీ ప్రాజెక్ట్, క్లీన్ టెక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, మెడ్ టెక్ జోన్, బిక్యూ టెక్స్టైల్స్ తదితర ప్రాజెక్టుల నిర్మాణంతో ఉత్తరాంధ్ర అన్నింటా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో విశాఖ పట్నం టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ బైరెడ్డి పోతనరెడ్డి, 18వ వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు గొలగాని పోలారావు, కళావతి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత ప్రాజెక్టులకు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రోత్సాహం

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ పోర్టు పర్యావరణహిత కార్యకలాపాలను ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే సోలార్, కవర్డ్ షెడ్ల ఏర్పాటుతో కాలుష్య నివారణ చర్యలు తీసుకుంటుంది. తాజాగా ఎగుమతులు, దిగుమతుల సమయంలో పోర్టులకు వచ్చే నౌకల నుంచి వెలువడే కాలుష్యం తగ్గించేందుకు విశాఖ పోర్టు కొత్త ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. 1000 కేవీఏ సామర్థ్యంతో లో వోల్టేజ్ షోర్ సిస్టమ్ను చైర్మన్ అంగముత్తు, డిప్యూటీ చైర్పర్సన్ రోషిణి అపరంజి ఇటీవల ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ 'హరితసాగర్' పథకంలో ఏర్పాటు చేస్తున్న ఈ సదుపాయం పోర్టులో అల్టర్నేట్ మారిటైం పవర్ (ఏఎంపీ)గా కీలకం కానుంది. కాండ్లా పోర్టులో ఇప్పటికే. ఈ విధానం అమలు చేస్తున్నారు. బెర్త్ ల వద్ద సరకు ఎగుమతి, దిగుమతి చేసే సమయంలో విద్యుత్ అవసరాలకు నౌకల్లో భారీ సామర్థ్యం గల జనరేటర్లు ఉపయోగిస్తారు. వీటి ద్వారా వాయు, నీటి కాలుష్యం జరుగుతుంది. ఇది ఆరికట్టడానికి బెర్త్ నుంచి ఓ కేబుల్ ద్వారా విద్యుత్ను లంగరు వేసిన నౌకలకు నేరుగా అందిస్తారు. దీనినే లో వోల్టేజ్ షోర్ పవర్ సిస్టమ్ (ఎల్వీఎస్పీ) అంటారు. రెగ్యులర్‌గా పోర్టుకు ఉపయోగించే 'సోలార్ శక్తినే ఈ షోర్ పవర్ ప్రాజెక్టుకు ఉపయోగిస్తారు. దేశంలో వందశాతం సోలార్‌పై నడిచే వాటిలోవిశాఖ పోర్టు అథార్టీ మొదటి స్థానంలో ఉంది. షోర్ పవర్ ప్రాజెక్టుతో నౌకలకు విద్యుత్ అవసరాలను తీరుతాయి, వాతావరణం కాలుష్యం కాకుండా ఉంటుంది. ప్రస్తుతం మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అవసరమైన కేబుల్స్ వేయడం, ఇతరత్రా కొన్ని పరికరాల ఏర్పాట్ల పనులు. పూర్తయ్యాయి. రెండో దశలో మరింత అధునాతన పరికరాలు ఏర్పాటు చేస్తారు. రూ.5.40 కోట్లు ప్రాజెక్టు వ్యయం కాగా రెండు దశలుగా అమలు చేస్తున్నారు. మూడు బెర్తల వద్ద ఏర్పాటు చేస్తారు. డ్ (బెంగళూరుకు చెందిన రోమాస్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటడ్ సహకారం తీసుకుంటున్నారు. 1000 కేవీఏ ఎల్ఎస్పీ ద్వారా.. సముద్రంలో లంగరు వేసిన ప్రతి నౌక నుంచి నీటిలోకి, గాల్లోకి విడుదలయ్యే కాలుష్యాన్ని ఈ యూనిట్‌తో అరికడతారు. ఇది రోడ్లపై ప్రయాణించే సుమారు 650 కార్లు విడుదల చేసే ఉద్గారాలకు సమానం.



# ఆగని వైసీపీ మూకల కుట్రలు



కర్నూలు (చైతన్యరథం): కర్నూలు జిల్లాలో భాజపా నాయకులపై ఆదోని పోలీసులు కేసు నమోదు చేయడాన్ని ఆ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం కర్నూలులోని ఓ ఫంక్షన్ హాల్లో భాజపా రాష్ట్ర నాయకులు పురుషోత్తం రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఓ ప్రైవేటు సంస్థకు సంబంధించిన భూమి విషయంలో భాజపా నాయకులు రామకృష్ణ. రామస్వామి మధ్యవర్తిత్వం చేశారు. ఈ విషయంలో ఎనిమిది నెలల తర్వాత ఆదోని మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేయడాన్ని తప్పుపట్టారు. కర్నూలు జిల్లాలో అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైకాపా నాయకులు కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ధర్నా చేయడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సమయానికి సాగునీరందించడమే లక్ష్యం

## పేదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు, (చైతన్యరథం): నియోజకవర్గంలో సాగునీటి సరఫరా, కాలువల నిర్వహణ, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పనితీరుపై ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఇరిగేషన్ శాఖ అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లు, సంబంధిత అధికారులు పాల్గొని ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు.నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమయానికి సాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి ఎకరాకు నీరు అందేలా క్రమబద్ధమైన పంపిణీ విధానం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడిక వల్ల నీటి ప్రవాహం తగ్గిపోతున్న నేపథ్యంలో, పూడిక తొలగింపు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు. ప్రధాన కాలువలు, ఉపకాలువలు, డిస్ట్రిబ్యూటరీలు అన్నింటినీ శుభ్రపరచి నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల పనితీరుపై ప్రత్యేకంగా దృష్టి సారించి పనిచేయని మోటార్లు, విద్యుత్ సమస్యలు, యాంత్రిక లోపాలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మతులు, ఆధునీకరణ పనులు చేపట్టి రైతులకు నిరంతర సాగునీటి సరఫరా ఉండేలా చూడాలని చెప్పారు.రైతుల అవసరాలు, పంటల పరిస్థితులు, నీటి లభ్యత వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రణాళికాబద్ధంగా నీటి నిర్వహణ చేపట్టాలని తెలిపారు. సమన్వయంతో పనిచేసి గరిష్ఠ ప్రయోజనం రైతులకు అందించాలని సూచించారు.అలాగే, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు ఫీల్డ్ స్థాయిలో అందుబాటులో ఉండాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసేలా కృషి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతుల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని, రైతుల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు తెలిపారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# కేరళ ఆశయ బాటలో ఉత్తరాంధ్ర గ్రామాలు

## పంచాయతీల సేవల్లో, శుభ్రతలో అధ్యయనం, అమలుకు ప్రయత్నం



చీపురుపల్లి(చైతన్యరథం): కేరళ రాష్ట్రం త్రిసూర్ జిల్లాలోని పంచాయతీలు ఐఎస్‌వో గుర్తింపు పొందడంలో దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయి. ఏ సేవ ఏ సమయానికి అందుతుందో తెలపడం.. కార్యాలయానికి వచ్చిన వారికి సహాయం అందించడం.. దస్త్రాల నిర్వహణ.. తడి, పొడి చెత్త సేకరణ.. ఇలా ప్రతి పంచాయతీ దేనికదే ఆదర్శంగా నిలుస్తోంది. మన రాష్ట్రంలో కూడా ఆ స్థాయిలో తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ ధ్యేయం. దీనిలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని పలు పంచాయతీల అధికారులను అక్కడికి పంపారు. చీపురుపల్లి, కొండపాలెం (గరివిడి), కురుపాం మేజరు పంచాయతీల సిబ్బంది, మండలాల డిప్యూటీ ఎంపీడీవోలు త్రిసూర్లోని కేరళ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుంచి 11 వరకు జరిగిన మూడు రోజుల సదస్సులో భాగస్వాములయ్యారు. అక్కడి అనుభవాలు వారి మాటల్లోనే ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపించవు. ప్రతి బ్లాక్ పరిధిలో కనీసం అయిదు వరకు గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా పంచాయతీల్లో సేవలు హెల్ప్ డెస్క్ నుంచి పని అయ్యే వరకు ప్రతి అంశాన్ని బయట బోర్డు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలనేవి కనిపించవు. తాగునీటి సీసాలు మాత్రమే ఉంటాయి. అవి కూడా అక్కడ ఏర్పాటు చేసిన ఇనుప గ్రిల్లో మాత్రమే వేయాలి. వాటిని సిబ్బంది సేకరించి, బయట విక్రయిస్తారు. వారానికి రెండుసార్లు పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరణకు ఇంటింటికీ వస్తారు. చెత్త బరువుకు తగ్గట్లు అవసరమైన కూరగాయలు అందించేలా అక్కడి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఎస్. నాగమణి, డిప్యూటీ ఎంపీడీవో, గరివిడి క్షేత్రస్థాయిలో పలు బ్లాక్‌లను సందర్శించారు. ప్రజలు అన్ని రకాలుగా అవగాహనతో ఉన్నారు. వారి స్ఫూర్తి మనప్రాంతంలో అవసరం అనిపించింది. ఆ రాష్ట్రంలో నేర్చుకున్న అంశాలను ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేస్తాం. అక్కడ నేర్పిన ప్రతి అంశం అమలవుతుందో లేదో పరిశీలించడానికి కేరళ బృందం వచ్చి, పరిశీలించాక ఐఎస్‌వో ధ్రువపత్రం అందిస్తారు.



# శ్రీ కరక చెట్టు పోలమాంబ సన్నిధిలో చోడే

విశాఖపట్టణం (చైతన్యరథం): ఈ నెల 30 , 31 వ తేదీలలో జరుగనున్న అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి రాట వేసారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ టీడీపీ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభి రామ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురాం రాజు పాల్గొన్నారు, అమ్మవారి దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు, గ్రామ పెద్దలు , టీడీపీ నాయకులు, బైరెడ్డి పోతన్న రెడ్డి, బొట్ట వెంకట రమణ, గేదెల నాగరాజు, కాళ్ళ శంకర్ బీజేపీ , జనసేన నేతలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

కొవ్వూరు, (చైతన్యరథం): పట్టణంలోని 11 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన రూ. 5,99,148/- ల విలువైన చెక్కులను కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యుడు ముప్పిడి వెంకటేశ్వరరావు లబ్దిదారుల ఇంటికి వెళ్ళి వారిని కలిసి అందజేశారు. రెడ్డి యశ్వంత్ రూ. 54,400/- మారం కోటేశ్వరి రూ. 33,000/- కటికి అనురాధ రూ. 39,205/-, 4. అల్లాడ పార్వతి రూ. 30,000/- గొర్రెల శ్రీను రూ. 26,346/- ఆకుల సత్యనారాయణ రూ. 1,17,483/- జొన్నకుటీ శ్రీనివాస్ రూ. 78,000/- రావిపాటి లిఖిత దేవి రూ. 35,227/- తోట కుశాల్ రూ. 41,246/-, బొడ్డు వెంకట రమణ రూ. 25,166/- నున్న పల్లవి రూ. 1,19,075/- లు. కార్యక్రమంలో మద్దిపట్ల శివరామ కృష్ణ గారు, కంఠమణి రామకృష్ణ , సూరపని చిన్ని, సూర్యదేవర రంజిత్, వేమగిరి వెంకట రావు, అర్జిల్లి రామకృష్ణ, బర్ల శ్రీను గారు, మారిశెట్టి సతీష్ గారు, బొబ్బిలి పేర్రాజు, కిలాని రమణ, బోండాడ సత్యనారాయణ, కొప్పాక జవహర్, బత్తి నాగరాజు, బొంతా కిషోర్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



# మిత్తల్ స్టీల్ ప్లాంటు శంకుస్థాపనకు ముమ్మరంగా ఏర్పాట్లు

అనకాపలి (చైతన్యరథం): 'మిత్తల్ స్టీల్ ప్లాంటు' శంకుస్థాపనకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో వివిధ శాఖల అధికారులు. ఉద్యోగులు పనుల్లో నిమగ్నమయ్యారు. శంకుస్థాపనకు సిద్ధం చేస్తున్న వేదిక ప్రాంతంలో పదుల సంఖ్యలో యంత్రాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి.ముఖ్యమంత్రితోపాటు ముఖ్యులు పాల్గొనే భూమి పూజ, సభా వేదిక ప్రాంగణానికి ఎకరాలు కేటాయించారు. ముఖ్య అతిథులు ముందుగా వస్తే వారు వేచి ఉండేందు గ్రీన్ రూంలను సిద్ధం చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి 30 వేల మందికిపైగా జనం హాజరవుతారని అంచనా. సభా ప్రాంగణంతోపాటు పార్కింగ్ ప్రాంతాల్లోనూ దుమ్ము లేవకుండా చర్యలు చేపడుతున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జనం ఉక్కపోతకు గురికాకుండా ఏసీలు, కూలర్లను ఏర్పాటు చేయనున్నారు. ప్రముఖులు వచ్చే వాహనాలను నిలిపేందుకు 20 ఎకరాల చొప్పున రెండు వీఐవీ పార్కింగ్లను సిద్ధం చేశారు. జనాన్ని తీసుకువచ్చే 450 బస్సులను నిలిపేందుకు 40 ఎకరాలను చదును చేశారు. సభా వేదికకు 400 మీటర్ల దూరంలో మూడు హెలిప్యాడ్లను నిర్మిస్తున్నారు. అతిథులకు స్వాగతం పలికేందుకు వచ్చే ముఖమై నేతలు, నాయకులు వేచి ఉండేందుకు వసతి కల్పిస్తున్నారు. సభా ప్రాంగణంలో విద్యుత్తు సంబంధ అవసరాల నిమిత్తం భారీ జనరేటర్లను పదుల సంఖ్యలో సిద్ధం చేస్తున్నారు. 150 బయో టాయిలెట్లను ఏర్పాటు చేశార లక్ష మంచినీటి ప్యాకెట్లు, 12 లక్షల మజ్జిగ ప్యాకెట్లను పంచనున్నారు. శంకుస్థాపన కార్యక్రమం ముగిసే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి అనిత సూచించారు. కలెక్టర్ విజయకృష్ణన్, సీఎం ప్రోగ్రాం సమన్వయకర్త సత్యనారాయణరాజు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన సత్యనారాయణరాజుతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు.





# ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధివేగవంతం

## మచిలీపట్నం ఎంపీ బాలశౌరి వెల్లడి

పెనమలూరు (చైతన్యరథం): పెనమలూరు, వణుకూరు రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ బాలశౌరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలసౌరీ మాట్లాడుతూ పెనమలూరు వణుకూరు రోడ్డుకు నాబార్డ్ ద్వారా 1.85 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. పెనమలూరు నుంచి వణుకూరు వరకు 3.4 కిలోమీటర్ల రోడ్డును మొదట 3.5 మీటర్ల వెడల్పుతో నిర్మించాల్సి ఉండగా, స్థానికుల భాగస్వామ్యంతో 5 మీటర్లకు విస్తరణ జరిగిందని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సహకారంతో సుమారు 2.5 కోట్లతో రోడ్డు పనులు జరిగాయని పేర్కొన్నారు. అభివృద్ధి అవసరాలు ఎక్కువగా ఉండి,నిధుల కొరత ఉన్న చోట్ల ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలిపారు. ఇది సీఎం చంద్రబాబు నాయుడు నమ్మకం కూడా అని అన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఉన్న పెనమలూరు నియోజకవర్గం అమరావతి అభివృద్ధితో పాటు వేగంగా ఎదుగుతుందని, దానికి తగిన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు.మున్సిపాలిటీల అభివృద్ధి కోసం నాఫీడ్ వంటి సంస్థలు 20 సంవత్సరాల వ్యవధి రుణాలు ఇస్తున్నాయని వెల్లడించారు. ప్రజలు చెల్లించే పన్నులను రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలకు వినియోగించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.అధికారులు, మంత్రులతో చర్చించి డ్రైనేజీ, రోడ్ల సమస్యలు లేకుండా మెరుగైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. చోడవరం వద్ద ప్రకాశం బ్యారేజీ తరహాలో ప్రాజెక్ట్ నిర్మిస్తే 3 టీఎంసీల నీరు నిల్వ అవుతుందని, ఇది తాగునీటి సమస్య పరిష్కారానికి ఉపయోగపడుతుందని తెలిపారు.జనాభా పెరుగుదల దృష్ట్యా ఈ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగకరమని, కృష్ణా డెల్టా సాగుకు కూడా నీరు సహకరిస్తుందని పేర్కొన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పడితే నియోజకవర్గం పట్టణ స్థాయిలో అభివృద్ధి చెందుతుందని హామీ ఇచ్చారు. పార్లమెంట్ సభ్యుడిగా కేంద్ర నిధులు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ తెలిపారు.



# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ (చైతన్యరథం): ఈపూరు మండలం వనికుంట గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై, ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని, ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాతే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కిందని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ ప్రజాసేవా స్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని చెప్పారు. ?ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా వనికుంట గ్రామం ఎప్పుడూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిందని, కార్యకర్తల అండదండలు పార్టీకి ఎల్లప్పుడూ ఉండాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ ఆశయ సాధనతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో, ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ రాపర్ల జగ్గారావు, ఈపూరు మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సుభిక్షపాలన

## గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం):రాష్ట్రంలో సుభిక్ష పాలన సాగుతోందని, అన్ని రంగాల ప్రజలు సంతోషంగా ఉన్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. యువత కలలను సాకారం చేసేలా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంపై ఆదివారం ఒక ప్రకటనలో ఆయన హర్షం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లో ప్రధానంగా విద్య, పోలీసు శాఖలకు ఎక్కువ పోస్టులు కేటాయించారని, రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్ద పీట వేయడమేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తోందని చెప్పారు. విద్యా రంగం బలోపేతం చేయడం ద్వారా అన్ని యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. పరిపాలన విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్ -1, గ్రూప్-2 పోస్టులు కేటాయించడం గమనించదగిన విషయమని పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పరీక్షల తేదీలు, నిర్వహణ వంటి అంశాలను వెల్లడించారని, దీంతో నిరుద్యోగులకు ఎలాంటి కన్ఫ్యూజన్ లేదని తెలిపారు.



ఎన్నికలకు ముందు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ పేరిట జగన్ నిరుద్యోగ యువతను దగా చేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో కమీషన్ల కక్కుర్తితో రాష్ట్రానికి పరిశ్రమలను రాకుండా తరిమికొట్టారని, దీంతో 34 లక్షల మంది యువత జీవితాలను నాశనం చేశారని విమర్శించారు. జగన్ పాలన అంతా అవినీతి, అరాచకాలతో సాగిందని, చంద్రబాబు నాయుడు పాలన వికాసం వైపు పయనిస్తోందని ఎమ్మెల్యే నసీర్ స్పష్టం చేశారు.

# బ్రిటీష్ ముష్కరులను గడగడలాడించిన రేనాటి వీరుడు వడ్డే ఓబన్న

## విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మంత్రి పార్ధసారథి, ఆవిష్కరించిన మంత్రి సవిత

నూజివీడు (చైతన్యరథం): రేనాటి వీరుడు వడ్డే ఓబన్నకు నూజివీడు పట్టణంలోని వడ్డెర యువత, బీసీ యువత ఘనంగా నివాళులు అర్పించారు. నూజివీడు పట్టణంలోని ఆర్ఆర్ పేటలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమం జౌళి, చేనేత పరిశ్రమలశాఖ మంత్రి ఎస్ సవిత, రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ని నూజివీడు వడ్డెర యువత బీసీ యువత నూజివీడు పట్టణంలోని రాజీవ్ సర్కిల్ నుండి ఆర్ఆర్‌పేట వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. వడ్డే ఓబన్నకు నివాళులు అర్పించారు. నినాదాలతో నూజివీడు పట్టణం హోరెత్తింది. వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంతో నూజివీడు పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. విగ్రహావిష్కరణ కార్యక్రమం అనంతరం నిర్వహించిన బహిరంగ సభనుద్దేశించి మంత్రి సవిత మాట్లాడుతూ రేనాటి వీరుడిగా బ్రిటీషువారిని గడగడలాడించిన వడ్డే ఓబన్నను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. బ్రిటీషువారి దాస్య శృంఖలాల నుండి భరతమాతను విడిపించేందుకు బ్రిటీషు సైన్యంపై గెరిల్లా యుద్ధం చేసిన వీరుడు వడ్డే ఓబన్న. వడ్డెర సామాజికవర్గానికి చెందిన ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటీషు వారికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. నల్లమల అడవులను కేంద్రంగా చేసుకుని యుద్ధాలు చేసిన ఓబన్న 39ఏళ్ల వయస్సులో బ్రిటీషు సైన్యం చేతికి చిక్కి దేశం కోసం ప్రాణాలర్పించారన్నారు. అదేవిధంగా నేటి యువత కూడా దేశం కోసం, రాష్ట్రం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీల అభ్యున్నతిని అడ్డుకోవాలని చూసే దుర్మార్గులకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో బీసీ సంక్షేమం, అభివృద్ధి కనుమరుగైయిందన్నారు. నేడు కూటమి పాలనలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో బీసీలు అభివృద్ధి చెందుతుంటే, దాన్ని ఓర్వలేక వైసీపీ అధినేత, నాయకులు, కార్యకర్తలు దుష్ప్రచారాలతో బీసీలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. ఇలాంటి నీచమైన పనులను బీసీలంతా ఒక్కటై ఎదురించాల్సిన అవసరం ఉంది అని మంత్రి సవిత అన్నారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు పట్టణంలో బీసీలంతా కూటమి ప్రభుత్వాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నారంటే చంద్రబాబుగారిపై బీసీలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసింది మొదలు విగ్రహావిష్కరణ వరకు అంకితభావంతో పనిచేసి, కార్యక్రమాన్ని జయప్రదం చేశారన్నారు. ప్రతి ఒక్క బీసీ సోదరుడికి, సోదరీమణికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. వడ్డే ఓబన్న అంటే బీసీలకు మార్గదర్శిగా అభివర్ణించారు.బీసీ యువతకు ఓబన్న నిత్యం ఆదర్శమన్నారు.





ప్రతియేటా ఓబన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి, ఆ మహనీయుని స్మరించుకోవడం మన బాధ్యత అని మంత్రి సారథి అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు బీసీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పడారుపల్లిలో అభివృద్ధి పనుల జాతర

## 240 చోట్ల కూటమి నేతలే ముఖ్య అతిథులు. ప్రజలే ప్రారంభకులు



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్, పడారుపల్లిలో 27 కోట్ల రూపాయలతో 240 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం జాతరను తలపించింది. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నగర మేయర్ దేవరకొండ సుజాత, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, బీజేపీ నాయకులు మండ్ల ఈశ్వరయ్య, జనసేన నగర అధ్యక్షులు దుగిశెట్టి సుజయ్ బాబు, జనసేన నాయకులు సుందరరామి రెడ్డి, నూనె మల్లికార్జున యాదవ్, గుణకుల కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడారు. స్వశక్తితో పైకి వచ్చిన నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కి కూడా చేయూతతో తోడుగా నేను ఉంటానని హామీ ఇచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు రావాలంటే తనకు చాలా ఇష్టమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆమంచర్ల గ్రామం ఎమ్మెస్ఎంఈ పార్కులో మంచి పరిశ్రమ త్వరలో వస్తున్నదని వెల్లడించారు.

తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2 సంవత్సరాలు పూర్తికాకముందే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న టెండర్లుపిలిచి, ప్రారంభం కావలసిన అభివృద్ధి పనుల విలువ 614 కోట్ల రూపాయలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. గత వైకాపా విధానాలతో రాష్ట్రం ఆర్థికంగా దివాళాతీసినా, తన అపార పరిపాలన అనుభవంతో ఈ వయసులో కూడా రాష్ట్ర ప్రజలకోసం ఎంతో కష్టం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.



# టీడీపీలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఖాయం

## నెల్లూరు పార్లమెంట్ జిల్లా టీడీపీ ప్రమాణస్వీకారోత్సవంలో మంత్రి ఆనం

నెల్లూరు (చైతన్యరథం): రెండు ఎకరాల స్థలంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నిర్మిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా నెల్లూరు పార్లమెంట్ జిల్లా టీడీపీ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ప్రమాణ స్వీకారానికి హాజరైన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, శాసనసభ్యులు, టీడీపీ నేతలు హాజరయ్యారు. మంత్రి ఆనం మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ నెల్లూరులో నూతన జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటుకు ఆదేశాలిచ్చారన్నారు. నెల్లూరు జిల్లా కార్యాలయంతో పాటు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అర ఎకరా స్థలంలో పార్టీ కార్యాలయాన్ని నిర్మించేందుకు పార్టీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలుగు దేశం పార్టీ కార్యాలయాలు నిర్మించి కార్యకర్తలకు, నేతలకు పరస్పర సమన్వయం ఉండేలా, పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలకు వేదికగా కార్యాలయాలను తయారుచేస్తామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చామన్నారు. మనం చేసిన మంచిని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశామని, చెప్పనివి కూడా చూపిస్తున్నామని వెల్లడించారు. 10 లక్షల కోట్లు అప్పు ఉన్నా, అప్పులకు వడ్డీలు అసలు చెల్లిస్తూ సంక్షేమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. కార్యకర్తలు, నాయకులందరూ మనకు అండగా నిలిచిన పార్టీ అభ్యున్నతికి మరింత కష్టపడి పని చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత బలోపేతమే మనందరిలక్ష్యం కావాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు తప్పకుండా ఉంటుందన్నారు.

# మానవతామూర్తి ముఖ్యమంత్రి చంద్రబాబు

## ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్, 120 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1 కోటి చెక్కుల పంపిణీ

వింజమూరు (చైతన్యరథం): ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పాల్గొని, మొత్తం 120 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1 కోటి పైగా ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సహాయాన్ని అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం, కృతజ్ఞత భావాలు స్పష్టంగా ప్రతిఫలించాయి. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్య చికిత్స కోసం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక పెద్ద ఆధారంగా నిలుస్తోందని ఈ కార్యక్రమం మరోసారి రుజువు చేసింది. చెక్కులు అందుకున్న అనేక మంది లబ్ధిదారులు, తమ కష్టసమయంలో ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక తోడ్పాటు తమ కుటుంబాలకు వెలుగునిచ్చిందని, కూటమి ప్రభుత్వం నిజంగా ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావిస్తూ, ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు మానవతా దృక్పథంతో సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజల ఆరోగ్య భద్రత, వైద్య అవసరాలు, ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సాధ్యమైనంత త్వరగా సహాయం అందించే దిశగా కృషి జరుగుతోందన్నారు. వైద్య చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ఉన్న ఎన్నో కుటుంబాలు సీఎం సహాయనిధి ద్వారా అందిన సాయంతో మళ్లీ కోలుకుని సాధారణ జీవన విధానంలోకి అడుగుపెడుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. అదేవిధంగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయగిరి నియోజకవర్గంలో సీఎం సహాయనిధి ద్వారా ఇప్పటివరకు మొత్తం రూ. 7.66 కోట్లు లబ్ధిదారులకు అందజేయబడినట్లు ఆయన వెల్లడించారు. ఇది ప్రజాసేవ పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని, పేదల ఆరోగ్యం మరియు ప్రాణ రక్షణ విషయంలో ప్రభుత్వం ఎంతగానో చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతగా భావిస్తూ, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడటం కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.










జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# అభివృద్ధిలో వెనకడుగు ప్రసక్తే లేదు..!

**ముత్తవకుంట్లలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ పార్థసారథి**



రాప్తాడు (చైతన్యరథం): గత 20నెలల్లో అభివృద్ధి చేయడంలో ఎక్కడా వెనుకడుగు వేయలేదని.. కానీ చేసింది చెప్పడంలో పార్టీ శ్రేణులు వెనుకబడ్డారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, హిందూపురం ఎంపీ పార్థసారథి అన్నారు. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామంలో 3.30కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్, 80లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, ఎంపీకి గ్రామస్థులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముత్తవకుంట్ల, తల్లిమడుగుల, బాలేపాళ్యం, నెమలివరం గ్రామాలకు సంబంధించి 3.30 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం 5080లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ పార్టీ నాయకులు ఎంపీ పార్థసారథిని కలిసి పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు కోటి రూపాయలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ సబ్ స్టేషన్ రావడంతో ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపినట్టైందన్నారు. తిరుపతిలో పని చేస్తున్న విద్యుత్ శాఖ అధికారి సంపత్ కుమార్ సహకారంతో మన ప్రాంతానికి కావాల్సిన ట్రాన్స్ ఫార్మర్లు, సబ్ స్టేషన్లు తీసుకొస్తున్నామన్నారు. గత వైసీపీ పాలనలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని.. ఒక అవగాహన రాహిత్యం ఉన్న వ్యక్తి పాలన సాగిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు చూశారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా 20ఏళ్లు వెనక్కు వెళ్లిపోయిందన్నారు. పోలవరం పూర్తికాక సాగునీటి సమస్యలు ఏర్పడ్డాయన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రాన్ని గాడిలో పెట్టారన్నారు. ఓ వైపు పోలవరం పూర్తి చేస్తూ ఇంకోవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేస్తున్నారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి ఇటు మడకశిర, కుప్పం వరకు నీరు తీసుకెళ్లడం, హిందూపురంకు వెళ్లే కాలువ వెడల్పు, పేరూరు ప్రాజెక్టుకు నీరందించే కాల్వల నిర్మాణం వేగంగా సాగుతున్నాయన్నారు. పేరూరు ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులకు 100కోట్లు విడుదల చేస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సీసీ రోడ్ల నిర్మాణం జరుగిందన్నారు. ఎంపీ నిధులు కూడా రాప్తాడుకు ఎక్కువగా ఇస్తున్నట్టు చెప్పారు. ఆరోజు అనేక కష్టాలు, పోరాటాలు చేసి అధికారంలోకి వచ్చి ఇంత అభివృద్ధి చేస్తుంటే దీనిని చెప్పుకోవడంలో మాత్రం వెనుకపడ్డారన్నారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవా, ఉద్యోగాల కల్పన వంటివి ఇన్ని జరుగుతున్నా.. చెప్పుకోవడంలో ఫలమవుతున్నామన్నారు. నాయకులు కూడా దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదన్నారు. తాను అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి కరుడుగట్టిన తీవ్రవాదిలా ఉంటానని స్పష్టం చేశారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఈ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ప్రజలకు, రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందిస్తున్నామన్నారు. నా గెలుపులో కీలకంగా ఉన్న ముత్తవకుంట్ల పంచాయతీ అంటే ఎంతో ఇష్టమని.. ఇక్కడ ఒకే రోజు సుమారు నాలుగు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ మండలంలో ఈ విద్యుత్ సబ్ స్టేషన్ తో పాటు సుమారు 20కోట్లతో సి.సి. మరియు బి.టి. రోడ్లు నిర్మించామన్నారు. సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణంతో ఈ ప్రాంతంలో శాశ్వతంగా సాగు, తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించబోతున్నట్టు చెప్పారు. భానుకోట, వేపకుంట, మద్దలచెరువు, కేఎన్ పాళ్యం, శివపురం, శివపురం కొట్టాల గ్రామాలకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్, చంద్రాచర్ల, దాదులూరు, కుర్లపల్లి, ఎగువతండా, దిగువ తండా లకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని రైతులు కోరారన్నారు. పై రెండు ప్రాంతాలతోపాటు న్యామద్దల, మన్నీల, ఆలమూరు, సోమలదొడ్డి, బండమీదపల్లి గ్రామాలలో సబ్ స్టేషన్స్ నిర్మించాలని ప్రతిపాదనలు పంపామని.. వాటితో పాటు ట్రాన్స్ ఫార్మర్లు కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇటు శ్రీ సత్యసాయి జిల్లాలోని మూడు మండలాలు, అనంతపురం జిల్లాలోని మూడు మండలాల్లో ఎప్పుడూ లేని విధంగా సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ సబ్ స్టేషన్‌లు నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. 20నెలల్లో అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. తాజాగా ఉగాది సందర్భంగా మంత్రి నారా లోకేష్ 10వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశారన్నారు. త్వరలోనే 10లక్షల వరకు రాష్ట్రంలో కొత్త పింఛన్లు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంత చేస్తుంటే వీటి గురించి ప్రజలకు చెప్పడంలో కొంత నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొన్ని చోట్ల దీనిపై బలంగా ప్రచారం చేస్తున్నా.. కొందరు నాయకులు వెనుకబడ్డారన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని.. చేసింది చెప్పడంలోనే మీరు వెనుకబడుతున్నారని ఈ విషయంలో మార్పు రావాలని సూచించారు.

# ఆత్మగౌరవానికి అర్థం చెప్పిన తెలుగుబిడ్డ ఎన్టీఆర్

**ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

బనగానపల్లె (చైతన్యరథం): పలుకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పిం మంత్రిసమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న స్వర్గీయ ఎన్టీఆర్ ఆలోచన విధానం నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఎన్టీఆర్ చనిపోయి దాదాపు 30 ఏళ్లు గడుస్తున్న తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కూడు, గూడు, నీడ పేరుతో సమాజంలో అణగారిన వర్గాలకు అభ్యున్నతి కోసం పార్టీని స్థాపించిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్ అన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం.. తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం స్థాపించిన 40 ఏళ్ల రాజకీయ పయనంలో టీడీపీ ఎన్నో ఆటుపోట్లను, ఎదురు దెబ్బలను తట్టుకుని నిలబడిందంటే అది మీ అందరి ఆశీస్సుల చలవేనన్నారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. నేడు ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి.. ఆస్తి కోసం తల్లిని, చెల్లిని రోడ్డెక్కించిన పరిస్థితి దాపురించిందన్నారు. ఇటువంటి వారి కోసమే నాడు ఎన్టీఆర్ ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించారన్నారు. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వారు రాష్ట్రానికి, ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. తెలుగుదేశం పార్టీ సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఎంతో మంది నాయకులు వచ్చారు.. వెళ్లిపోయారు..నాటి నుంచి నేటి వరకు పార్టీ జెండాను తమ గుండెల్లో పెట్టుకుని మోస్తున్న పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలకు తన నా పాదాభివందనాలు అర్పిస్తున్నానని మంత్రి బీసీ పేర్కొన్నారు.



## పకడ్బందీగా స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లు

**పరిశీలించిన ఎమ్మెల్యే మద్దిపాటి తదితరులు**

గోపాలపురం (చైతన్యరథం): అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లిలో జరగనున్న భారీ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన సభా వేదిక ఏర్పాట్లను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పరిశీలించారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు పాల్గొననున్న ఈ కార్యక్రమం సుమారు లక్షా యాభై వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రతిష్టాత్మక స్టీల్ ప్లాంట్‌కు అంకురార్పణ జరుగుతోంది. ఈ సందర్భంగా సభా ప్రాంగణం, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, ప్రజల సౌకర్యాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎమ్మెల్యే, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ పర్యవేక్షణలో భాగంగా సీఎం పర్యటన సమన్వయకర్తలు మంతెన సత్యనారాయణ రాజు పెందుర్తి వెంకటేష్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, వుడా చైర్మన్ ప్రణవ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్టల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

**ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**

పాతపట్నం (చైతన్యరథం): అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు కానున్న అర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి సంబంధించి పాతపట్నం నియోజకవర్గంలో విస్తృత ప్రచారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈరోజు పాతపట్నం మండలం తామర గ్రామంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ మామిడి గోవిందరావు గారు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.మార్చి 23న జరగనున్న ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలను ఆహ్వానిస్తూ ఇంటింటికీ వెళ్లి వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రత్యేకంగా 42 క్లస్టర్లలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ప్లాంట్ ద్వారా సుమారు 20,000 ప్రత్యక్ష ఉద్యోగాలు, 55,000 నుంచి 60,000 వరకు పరోక్ష ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే పరిశ్రమ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రోడ్లు, విద్యుత్, కాలువలు వంటి మౌలిక వసతులు మెరుగుపడతాయని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సభలు, బైక్ ర్యాలీలు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే "ఏష్మ్రుఅన్ాశీబ జవీ" కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఇంచార్జులు, కార్యకర్తలు, యువత మరియు టీడీపీ అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.







# బ్రిటన్ గడ్డపై తెలుగు వెలుగు





## లీడ్స్ నగరంలో ఉగాది వేళ ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనం

**లీడ్స్ (యునైటెడ్ కింగ్‌డమ్):** పరాయి దేశంలో ఉన్నా మన మూలాలను మరవలేమని లీడ్స్ నగరంలోని తెలుగు వారు నిరూపించారు. తెలుగు నూతన సంవత్సరమైన 'పరాభవ' నామ సంవత్సర ఉగాది వేడుకలను తెలుగు కుటుంబాలన్నీ కలిసి ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నాయి. ఇందులో 50 నుంచి 60 కుటుంబాలకు చెందిన సుమారు 100 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో విచ్చేసిన తెలుగు వారితో లీడ్స్ నగరం సందడిగా మారింది.

ఈ కార్యక్రమాన్ని షర్మిల అడుసుమిల్లి, నిర్మల చలికి, రాణి కొల్లా, స్వప్న కోమటి, వీణ అడుసుమిల్లి, వహీద, శివ తన్నీడి, శివాజీ కొల్లా, రాజ్ కోయ, వీరేష్, అస్మీర్, జగదీష్ బండారుపల్లి వంటి ప్రముఖులు ముందుండి జరిపించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని అందరికీ పంపిణీ చేసి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులు, పెద్దలు, మహిళల ఆటపాటలు, నృత్యాలతో వేదిక కళకళలాడింది. నోరూరించే తెలుగు పిండి వంటలతో కూడిన విందు భోజనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లీడ్స్‌లోని తెలుగు వారు ఇంత పెద్ద ఎత్తున ఐకమత్యంతో పండుగ జరుపుకోవడంపై అక్కడి ప్రవాసులు హర్షం వ్యక్తం చేశారు. విదేశాల్లో పుట్టి పెరుగుతున్న చిన్నారులకు మన సంస్కృతిని అందించడమే లక్ష్యంగా వేడుక నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు.

# బోస్టన్‌లో అట్టహాసంగా 'కిక్ ఆఫ్' వేడుక

## జూన్‌లో 'మాటా' రెండో మహాసభల నిర్వహణపై సభ్యుల చర్చ

**మసాచుసెట్స్:** మన అమెరికా తెలుగు సంఘం (మాటా) తన రెండో మహాసభల దిశగా తొలి అడుగును అత్యంత ఉత్సాహంగా వేసింది. మసాచుసెట్స్‌లోని బోస్టన్ వేదికగా ఆదివారం మాటా కన్వెన్షన్-2026 కిక్ ఆఫ్ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఆక్టన్‌లోని బెలో ఫార్మ్స్ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ వేడుకకు బోస్టన్, పరిసర ప్రాంతాల నుంచి తెలుగు వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మన సంస్కృతిని సెలబ్రేట్ చేస్తూ కమ్యూనిటీని ఏకం చేసే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ అలరించింది.

**మహాసభల దిశగా సన్నాహాలు:** జూన్ 19, 20 తేదీల్లో ఫిలడెల్ఫియాలో జరగనున్న




మాటా రెండో మహాసభలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ కిక్ ఆఫ్ ఈవెంట్‌ను విజయవంతం చేయడంలో బోస్టన్ కోర్ టీమ్ సభ్యులు రమేష్ గెంట్యాల, డాక్టర్ మహేందర్ దేవాల్, నాగార్జున బొడ్డు, వెంకట్ ద్యావనపల్లి, రాయ్ (రాయదాస్) మంతెన, వినయ్ వికాస్, స్వాతి కిషోర్ అందే, శ్వేత అడేపు, వెంకట్ మారోజు కీలక పాత్ర పోషించారు.

**కన్వెన్షన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు:** రమణ కె కిరణ్ దుద్దాగి (ప్రెసిడెంట్), శ్రీధర్ గూడల (కన్వీనర్), టోనీ జన్ను, దాము గేదెల (కో-కన్వీనర్లు), ఇతర ప్రతినిధులు ఈ ప్రారంభ వేడుక ద్వారా రాబోయే మహాసభలకు అద్భుతమైన ఊపునిచ్చారు.

"బి దేర్.. బి పార్ట్ ఆఫ్ ది ఎనర్జీ.. బి మాటా!" అనే నినాదంతో సాగిన ఈ ఈవెంట్ తెలుగు వారి ఐక్యతను చాటిచెప్పింది. కన్వెన్షన్ 2026 ప్రయాణానికి ఇది ఒక మర్చిపోలేని ఆరంభమని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

# టంపాలో ఏప్రిల్ 4న 'తెలుగు క్వీన్స్ నైట్'

**ఫ్లోరిడా:** ఫ్లోరిడాలోని తెలుగు మహిళల కోసం తెలుగు అసోసియేషన్ ఆఫ్ ఫ్లోరిడా (TAF) ఒక వినూత్నమైన, ఉత్సాహభరితమైన వేడుకకు శ్రీకారం చుట్టింది. "తెలుగు క్వీన్స్ నైట్-టాలీవుడ్ గ్లామ్ నైట్" పేరుతో కేవలం మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమం ఏప్రిల్ 4న ఘనంగా జరగనుంది.

**కార్యక్రమ విశేషాలు:**

టాలీవుడ్ థీమ్‌తో సాగే ఈ గ్లామ్ నైట్‌లో సంగీతం, నృత్యం, వినోదానికి పెద్దపీట వేశారు.

**టాలెంట్ షో:** డాన్స్, సింగింగ్, స్కిట్స్ ద్వారా మహిళలు ప్రతిభ చాటుకోవచ్చు.

**ఫ్యాషన్ వాక్:** తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా సాగే ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

**డ్రెస్ కోడ్:** పాల్గొనే వారు తమకు ఇష్టమైన తెలుగు సినిమా క్యారెక్టర్‌లా ముస్తాబై రావలసి ఉంటుంది.

**మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం:** ఈ వేదికపై మహిళా వ్యాపారవేత్తల వివరాలను ప్రదర్శించి వారిని ప్రోత్సహించనున్నారు.




వీటితో పాటు ఇంటరాక్టివ్ గేమ్స్, ఎగ్జైటింగ్ ప్రైజెస్, ఫొటో బూత్, డీజే డాన్స్ ఫ్లోర్, అల్పాహార విందు వంటి సౌకర్యాలు కల్పించారు.

**తేదీ: ఏప్రిల్ 4 (శనివారం)**

**సమయం:** సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు

**వేదిక:** న్యూ టంపా పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ (New Tampa Performing Arts Center)

ఈ వేడుకకు ప్రవేశం పూర్తిగా ఉచితం. కానీ ముందస్తు రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఆసక్తి గల మహిళలు ఇమేజ్‌లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా లేదా ఆన్‌లైన్ లింక్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# తెలుగు వారితో 'మాటా' మంతి

## భారత కాన్సులేట్ జనరల్ రమేష్‌బాబు లక్ష్మణన్‌తో 'మీట్ అండ్ గ్రీట్'

**యూఎస్ఏ:** మన అమెరికా తెలుగు సంఘం (మాటా) ఆధ్వర్యంలో భారత కాన్సులేట్ జనరల్ రమేష్‌బాబు లక్ష్మణన్‌తో శనివారం నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' ఘనంగా ముగిసింది. వర్చువల్ సెమినార్ రూపంలో జరిగిన సమావేశంలో అనేక మంది తెలుగు వారు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమ విజయవంతం కోసం అట్లాంటా బృందం సభ్యులు నగేష్ చిలకపాటి, శ్రీనివాస్ కుక్కడపు, శిరీష బైరెడ్డి, శిరీష సజ్జ, రాజేష్, కాశ్యప్ పర్చా, విజయ్ ఆనంద్ మారంరాజు ప్రత్యేక కృషి చేశారు.



**'మాటా' కార్యవర్గం:**

ప్రెసిడెంట్: రమణ కె కిరణ్ దుద్దాగి
ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్: ప్రవీణ్ గూడూరు
జనరల్ సెక్రటరీ: విజయ్‌భాస్కర్ కలాల్
ట్రెజరర్: శ్రీధర్ గూడల
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్: నగేష్ చిలకపాటి
నేషనల్ కో-ఆర్డినేటర్: టోనీ జన్ను
ప్రోగ్రామ్/ఈవెంట్స్ డైరెక్టర్: స్వాతి అట్లూరి
కమ్యూనిటీ సర్వీసెస్ డైరెక్టర్: కల్యాణి బెల్లంకొండ
ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్: మహేందర్ నరాల
అడిషనల్ సెక్రటరీ: శ్రీధర్ పెంత్యాల
స్పిరిట్యువల్, మెంబర్‌షిప్ డైరెక్టర్: శిరీష గుండపునేని
పబ్లిసిటీ, పీఆర్ మీడియా డైరెక్టర్: ప్రశాంత్ శ్రీపెరంబుధూరు
స్పోర్ట్స్ డైరెక్టర్: సురేష్ ఖజానా
ఇండియా కో-ఆర్డినేటర్: డాక్టర్ విజయ్‌భాస్కర్ బొల్గం

ఇదే ఉత్సాహంతో జూన్ 19, 20 తేదీల్లో ఫిలడెల్ఫియాలో జరగనున్న మాటా 2వ మహాసభలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

# మోదీ అరుదైన రికార్డ్



- సుదీర్ఘకాలం ప్రభుత్వాధిపతిగా పాలన
- దీర్ఘకాలం కాంగ్రెసేతర ప్రధానిగా తొలి నేత
- 8,931 రోజుల పాటు సుదీర్ఘకాలం

ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన రికార్డు నెలకొల్పారు. ఎలాంటి విరామమూ లేకుండా 8,931 రోజుల పాటు సుదీర్ఘకాలం ప్రభుత్వాధిపతిగా (గుజరాత్ సీఎం పదవీకాలం సహా) పని చేసిన వ్యక్తిగా నిలిచారు. ఇప్పటివరకు ఈ రికార్డు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ (8,930 రోజులు) పేరిట ఉంది. తాజాగా ఆయన రికార్డును ప్రధాని మోదీ అధిగమించారు. పవన్ కుమార్ 8,930 రోజుల పాటు సిక్కిం సీఎం హోదాలో ఉన్నారు. నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి హోదాలతో అన్ని రోజుల పదవీకాలాన్ని పూర్తి చేశారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోదీ 2014లో ప్రధాని అయ్యేవరకు ఆ పదవిలో ఉన్నారు. 2014 నుంచి నేటి వరకు ప్రధానిగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో 8,931 రోజుల పాటు ప్రభుత్వాధినేతగా ఉన్నారు. అంతేకాదు గుజరాత్‌కు అత్యధిక కాలం సీఎంగా ఉన్న రికార్డు కూడా మోదీ పేరిటే ఉంది. అలాగే ముఖ్యమంత్రిగా ఎక్కువ అనుభవం ఉన్న ప్రధాని కూడా మోదీనే కావడం గమనార్హం. ఇక, ప్రధాని పదవిలో కొనసాగుతూ కూడా మోదీ పలు రికార్డులను నెలకొల్పారు. స్వాతంత్ర్యానంతరం జన్మించి, దీర్ఘకాలం ప్రధానిగా ఉన్న కాంగ్రెసేతర తొలి నేతగా మోదీ నిలిచారు. కేంద్రంలో రెండుసార్లు పదవీ కాలాన్ని పూర్తి చేసుకుని మూడోసారి అధికారం చేపట్టిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా రికార్డు నెలకొల్పారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న రెండో నేతగా నరేంద్ర మోదీ నిలిచారు.



## అమెరికా నుంచి మంగళూరుకు ఎల్‌పీజీ నౌక

మంగళూరు: భారతదేశ ఇంధన అవసరాలను తీర్చడంలో భాగంగా, అమెరికా నుంచి భారీ పరిమాణంలో ద్రవీకృత పెట్రోలియం గ్యాస్‌తో కూడిన కార్గో నౌక ఇవాళ ఉదయం కర్ణాటకలోని న్యూ మంగళూరు పోర్ట్‌కు చేరు కుంది. ఈ 'పైక్సిస్ పయనీర్' అనే నౌక సుమారు 45,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీని మోసుకొచ్చింది. దక్షిణ భారతదేశంలోని గృహ, పారిశ్రామిక అవసరాలకు ఇది ఎంతో కీలకం కానుంది. మన దేశానికి సాధారణంగా గల్ఫ్ దేశాల నుంచి గ్యాస్ దిగుమతులు ఎక్కువగా ఉంటాయి. అయితే ఇప్పుడు అమెరికా నుంచి నేరుగా భారీ నౌక రావడం ఇంధన వనరుల వైవిధ్యీకరణలో భాగంగా భావిస్తున్నారు. మంగళూరు పోర్ట్ ద్వారా అన్‌లోడ్ చేసే ఈ గ్యాస్‌ను పైప్‌లైన్లు, ట్యాంకర్ల ద్వారా కర్ణాటకతో పాటు కేరళ, తమిళనాడులోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేయనున్నారు.

## అస్సాం పోలీస్ క్యాంపుపై ఉల్ఫా మిలిటెంట్ల దాడి

- నలుగురు భద్రతా సిబ్బందికి గాయాలు



తిన్సుకియా: అస్సాంలోని తిన్సుకియా జిల్లాలోని అస్సాం పోలీసు కమాండో క్యాంప్‌పై ఆదివారం తెల్లవారు జామున మిలిటెంట్ దాడి జరిగింది. ఈ దాడిలో నలుగురు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. జగున్ ఏరియాలో జరిగిన ఈదాడికి తామే బాధ్యులమని నిషేధిత యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం ఇండిపెండెంట్ (ఉల్ఫా-ఐ) ప్రకటించింది. తమ సంస్థపై పోలీసులు తరచు దాడులు చేస్తుండటం, గత ఏడాది జూలైలో ఇండియా-మయన్మార్ సరిహద్దుల్లోని తమ మొబైల్ క్యాంపుపై ఆర్మీ జరిపిన డ్రోన్ దాడులకు ప్రతిగా 'ఆపరేషన్ బిజోలీ' పేరుతో ఈ దాడి జరిపినట్టు పేర్కొంది. అధికారుల సమాచారం ప్రకారం, అస్సాం పోలీసు కమాండో క్యాంపుపై మిలిటెంట్లు రాకెట్ ప్రొపెల్డ్ గ్రెనేడ్ (ఆర్‌పీజీ) షెల్స్‌ను పలుసార్లు పేల్చగా, ఐదు షెల్స్ పేలాయి. క్యాంపులోని భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఎదురుకాల్పులు జరిపాయి. అరుణాచల్ ప్రదేశ్‌తో ఉన్న అంతర్రాష్ట్ర సరిహద్దు నుంచి తప్పించుకుని వచ్చిన ఏడుగురు సభ్యుల బృందం ఈదాడికి పాల్పడినట్టు అనుమానిస్తున్నామని చెప్పారు. మిలిటెంట్ల దాడిలో గాయపడిన నలుగురు సిబ్బందిని డిబ్రూగఢ్‌లోని అస్సాం మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. క్షతగాత్రులకు ప్రమాదం తప్పిందని, పరిస్థితి నిలకడగా ఉందని ఏఎంసీహెచ్ సూపరింటెండెంట్ ధ్రువజ్యోతి భయాన్ వివరించారు. అస్సాంలో ఏప్రిల్ 9న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ముందు ఈ దాడి జరగడంతో పోలీసులు, భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి.

## రోప్‌వే ట్రాలీ విరిగిపడి మహిళ మృతి

- మరో ఏడుగురికి గాయాలు

న్యూఢిల్లీ: ఛత్తీస్‌గఢ్ జిల్లా మహాసముంద్ జిల్లాలో కొండపై నున్న ఆలయం నుంచి కిందకి వస్తున్న రోప్ వే ట్రాలీ తెగిపడిన ఘటన ఆదివారం నాడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఒక మహిళ మృతి చెందగా, ఏడుగురు గాయపడ్డారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో ఎనిమిది మంది ప్రయాణికులతో ట్రాలీ కేబుల్ కిందకు వస్తుండగా తెగిపడినట్టు అధికారులు తెలిపారు. బాధితులు నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేందుకు కొండపై నున్న ఖల్లారి మాత ఆలయానికి వచ్చినప్పుడు ఈ ప్రమాదం జరిగింది. మృతురాలిని రాయపూర్‌కు చెందిన 28 ఏళ్ల ఆయూషి సత్నాగ్‌గా గుర్తించారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై అధికారులు విచారణ జరుపుతున్నారు.

**ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి సంతాపం**

ఖల్లారి మాత ఆలయం వద్ద జరిగిన ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు వైద్య చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఖల్లారి మాతను ప్రార్థిస్తున్నట్టు చెప్పారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ

- సీనియర్ మంత్రులతో మోదీ కీలక భేటీ



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సీనియర్ మంత్రులతో కీలక భేటీ నిర్వహించనున్నారు. ప్రధానంగా కీలక రంగాలైన పెట్రోలియం, విద్యుత్, ఎరువుల పరిస్థితిపై ఈ భేటీలో సమీక్షించనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ సరఫరా గొలుసులో ఏర్పడిన అంతరాయాల నేపథ్యంలో ఈ సమీక్షా సమీవేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నాయి. దేశవ్యాప్తంగా ఎలాంటి అంతరాయం లేకుండా ఇంధనం సరఫరా జరగడం, సరకుల రవాణాలో ఇబ్బందులు లేకుండా చూడటంపై ఈ సమావేశం ప్రధానంగా దృష్టి సారించనున్నట్టు చెబుతున్నారు. వినియోగదారులు, పరిశ్రమల ప్రయోజనాలకు కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆ వర్గాలు వెల్లడించాయి. పశ్చిమాసియాలో ఘర్షణలతో ఇంధన సంక్షోభ తలెత్తిందని ప్రధాని మోదీ ఈనెల 12న పేర్కొన్నారు. ఇది భారత్‌కు కీలక పరీక్షగా మారినందున, పరిస్థితులను ఓర్పు, ప్రజాచైతన్యంలో ఎదుర్కోవాలని అభిప్రాయపడ్డారు. ఇంత ర్జాతీయ సరఫరా గొలుసులో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. పశ్చిమాసియాలో ఘర్షణలు మొదలైనప్పటి నుంచి ప్రస్తుత పరిస్థితిపై ఇజ్రాయెల్, ఇరాన్‌తో పాటు సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఫ్రాన్, మలేషియా నాయకులతో మోదీ సంప్రదింపులు సాగిస్తున్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు తప్పనిసరి

- ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు

**ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు**



ఢిల్లీ: వచ్చే నెలలో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భారత ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న 2,18,807 పోలింగ్ కేంద్రాల్లో ప్రామాణిక వసతులు కల్పించాలని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఓటర్లకు 'హ్యూటీ'.. పోలింగ్ కేంద్రాల్లో తప్పనిసరి వసతులు: ఓటింగ్ శాతాన్ని పెంచడంతో పాటు, ఓటర్లకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించేందుకు ఎన్నికల సంఘం 'అష్యూర్డ్ మినిమమ్ ఫెసిలిటీస్' పేరుతో కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది.

**మౌలిక సదుపాయాలు**

ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, నీటి సదుపాయం తో కూడిన టాయిలెట్లు, ఎండ తగలకుండా వెయిటింగ్ ఏరియాలో నీడ ఉండాలి. దివ్యాంగులు, వృద్ధుల కోసం శాశ్వత ర్యాంపులను ఏర్పాటు చేయాలి. ఓటర్లు నిలబడాల్సిన అవసరం లేకుండా వరుస క్రమంలో నిర్దీత దూరంలో బెంచీలను ఏర్పాటు చేయాలని ఈసీ ఆదేశించింది. ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రం వెలుపల మొబైల్ ఫోన్లను భద్రపరిచేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తారు. ఓటర్లు తమ ఫోన్లను అక్కడ అప్పగించి ఓటు వేసిన తర్వాత తిరిగి తీసుకోవచ్చు.

**ఓటర్ అసిస్టెన్స్ బూత్‌లు**

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. ఇక్కడ ఉండే బూత్ లెవల్ ఆఫీసర్లు ఓటర్లకు వారి సీరియల్ నంబర్, ఇతర వివరాలను వెతకడంలో సహాయపడతారు. దీనివల్ల ఓటర్లు తమ పేరు కోసం కంగారు పడాల్సిన అవసరం ఉండదు.

**సమాచార పోస్టర్లు**

ఓటింగ్ ప్రక్రియ సులభతరానికి నాలుగు రకాల ప్రామాణిక పోస్టర్లను ప్రదర్శిస్తారు. 1.పోలింగ్ కేంద్రం వివరాలు. 2.అభ్యర్థుల జాబితా 3.ఓటర్లు చేయదగినవి, చేయకూడనివి 4.ఓటు వేసేందుకు అనుమతించే గుర్తింపు కార్డుల వివరాలు కేంద్రాల దగ్గర ఉంచు తారు.

# ట్రంప్ వార్నింగ్‌తో తగ్గిన ఇరాన్!

## శత్రునౌకలు వినా.. హార్మూజ్ దారి ఓకే



హార్మూజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాల్సిందేనని, లేదంటే విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ స్పందించింది. శత్రు దేశాలకు చెందినవి వినా.. అన్ని నౌకలూ తమతో సమన్వయం చేసుకుంటూ హార్మూజ్ ద్వారా వెళ్లొచ్చని పేర్కొంది. ఈమేరకు ఐరాసలోని ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్ (ఐఎంవో)లో ఇరాన్ సీనియర్ ప్రతినిధి అలీ మౌసావి ఈ విషయాన్ని వెల్లడించారు. హార్మూజ్‌లో ప్రస్తుత పరిస్థితికి అమెరికా, ఇజ్రాయెల్ ప్రధాన కారణమని మౌసావి ఆరోపించారు. దౌత్యానికి ఇరాన్ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని, అయినప్పటికీ.. దురాక్రమణ నిలిపివేయడం, పరస్పర విశ్వాసం ఎంతో ముఖ్యమన్నారు. నావికుల రక్షణ, సముద్ర భద్రతను మెరుగుపరచడానికి ఐరాస విభాగమైన ఐఎంవోకు సహకరించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందన్నారు. ఇదిలాఉంటే, హార్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవకుంటే.. ఇరాన్‌లోని పలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. అతిపెద్ద విద్యుత్ కేంద్రంతోనే ఈ దాడులు ఆరంభిస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఇరాన్ నుంచి ఈ స్పందన రావడం గమనార్హం.

# 'లిటిల్ ఇండియా'పై ఇరాన్ క్షిపణులు

ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడుతోంది. తాజాగా ఇరాన్ క్షిపణులు అక్కడి డిమోనా నగరాన్ని తాకాయి. ఈ దాడుల్లో 30మంది గాయపడినట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతాన్ని 'లిటిల్ ఇండియా'గా పిలుస్తారు. ఇక్కడి జనాభాలో దాదాపు 30శాతం భారత సంతతికి చెందినవారు ఉండడమే కారణం. కొన్ని దశాబ్దాల క్రితమే వారు స్థిరపడ్డారు. టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం... 1950– 1960లలో భారత్– యూదు కమ్యూనిటీకి చెందిన అనేకమంది ఇజ్రాయెల్‌కు వలస వెళ్లారు. వీరిలో అత్యధికులు మహారాష్ట్రకు చెందినవారు, కాగా కేరళ, కోల్‌కతాకు చెందిన వారూ ఉన్నారు. వారంతా డిమోనా ప్రాంతంలో స్థిరపడ్డారు. దీంతో అది లిటిల్ ఇండియాగా పేరు పొందింది. ఇటీవల మిజోరం, మణిపూర్‌కు చెందిన మరికొంతమంది భారత యూదులు కూడా డిమోనాకు వలస వెళ్లారు. ప్రస్తుతం ఈ నగరంలో దాదాపు 7,500మంది భారత సంతతి ప్రజలు నివసిస్తున్నారు. వీరు అనర్గళంగా మరాఠీలో మాట్లాడగలరు. అక్కడక్కడా హిందీ మాటలు కూడా వినిపిస్తాయి. వారు నడిపే



దుకాణాల్లో సోన్పాడ్డా, గులాబ్ జామ్, పాప్రి చాట్, భేల్పురివంటి భారతీయ రుచులూ పలకరిస్తాయి. ఇక్కడి భారతీయుల్లో అత్యధికులు వజ్రాల వ్యాపారులుగా, ఐటీ నిపుణులుగా కొనసాగుతున్నారు. ఆహారం మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతీ సంప్రదాయాలనూ పాటిస్తారు.ఓనం,దీపావళివంటి పండగలను ఘనంగానిర్వహిస్తారు. 2025లో ఇక్కడ నిర్వహించిన ఇండియన్ ఫిల్మ్ ఫెస్ట్‌లో నెల రోజుల పాటు థియేటర్లు కిక్కిరిసిపోయాయి. కొన్ని నెలల క్రితం ఆ నగరంలో జరిగిన మొట్టమొదటి భారతీయ సంగీత ఉత్సవానికి మంచి స్పందన లభించింది. డిమోనాతోపాటు హైఫా, టెల్ అవీవ్, అరద్, నెతన్యా, అపులావంటి నగరాల్లోనూ భారత సంతతి ఉన్నారు.



# తడబడుతున్న ట్రంప్

## అమెరికా అధ్యక్షుడి ఆరోగ్యంపై మరోసారి చర్చ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై మరోసారి చర్చ ప్రారంభమైంది. ఎయిర్‌ఫోర్స్ వన్‌నుంచి దిగేటప్పుడు ఆయన కాస్త తడబడుతూ అడుగులు వేయడమే అందుకు కారణం. శనివారం ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ట్రంప్ ఫ్లోరిడాకు చేరుకున్నారు. ఈ క్రమంలో రెయిలింగ్ పట్టుకుని విమానం దిగుతూ కన్పించారు. మధ్యలో ఆగుతూ, తడబడుతూ, జాగ్రత్తగా నడుస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. కాగా.. దీనికి ముందు రోజు ఓ కార్యక్రమానికి సంబంధించిన వీడియో కూడా తాజాగా వైరల్ అవుతుంది.అందులో ట్రంప్ కుర్చీలో కూర్చునేందుకు ఇబ్బంది పడినట్టుగా కన్పిస్తోంది. దీంతో అధ్యక్షుడి ఆరోగ్యం పై మరోసారి వార్తలు వస్తున్నాయి. ఈవీడియోలపై కొందరు నెగెటివ్ కామెంట్లు పెడుతుండగా.. మరికొందరు ఇది సాధారణమైన విషయమేనని కొట్టిపారేస్తున్నారు. ఇక, ట్రంప్ ఆరోగ్యంపై గతంలోనూ చర్చ జరిగింది. వైట్‌హౌస్ ఎప్పటికప్పుడు ఖండిస్తూ వచ్చింది. ట్రంప్ కూడా తాను చాలా ఆరోగ్యంగా ఉన్నానని అనేకసార్లు పేర్కొన్నారు.

# 'ట్రంప్‌నుంచి గ్రీన్‌ల్యాండ్‌ను కాపాడతాం'

వనరులపరంగా ఎంతో కీలక దీవి అయిన గ్రీన్‌ల్యాండ్‌ను చేజిక్కించుకునేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర ప్రయత్నాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై ఇరాన్ అధికారి తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ నుంచి 'గ్రీన్‌ల్యాండ్‌ను రక్షించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. 'గ్రీన్‌ల్యాండ్‌ను అప్పగించాలని ట్రంప్ మొదట ఐరోపాను బెదిరించారు. తర్వాత వారిని బతిమలాడుకున్నారు. ఇప్పుడు ఏకంగా దాన్ని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఐరోపాకు నేను చెప్పేది ఒకటే. మీరు మీ గ్రీన్లాండును కాపాడుకోలేకపోతే మా సాయం అడగండి. మేము ఆయననుంచి దాన్ని కాపాడతాం. అందుకు మేం సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. అయితే, ఆ దీవికి ఎలా రక్షణ కల్పిస్తారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను నిర్బంధించిన తర్వాత గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకుంటామని ఈ ఏడాది ప్రారంభంలో ట్రంప్ చేసిన ప్రకటనలు సంచలనం సృష్టించాయి. దీనిపై చర్చలు జరపాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. అయితే, డెన్మార్క్ అందుకు నిరాకరించడంతో దీనిపై ఎలాంటి ఒప్పందం కుదరలేదు. 'గ్రీన్‌ల్యాండ్ విషయంలో తనకు మద్దతు తెలపని ఈయూ దేశాలపై అదనపు సుంకాలను విధిస్తానని తొలుత బెదిరించిన ఆయన.. తర్వాత వెనక్కి తగ్గారు. ఇరాన్ అధికారి వ్యాఖ్యలతో తాజాగా ఈ అంశం మరోసారి చర్చకు వచ్చింది.





## కెన్యా తీరంలో చిక్కుకున్న లగ్జరీ కార్లు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. గల్ఫ్ దేశాలపై దాడులుచేస్తున్న ఇరాన్..హార్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపైనా ఆంక్షలుకొనసాగిస్తోంది.దీంతో.. అనేక ఇంధన,సరకు రవాణానౌకలు నిలిచిపోతున్నాయి. ఈక్రమంలోనే జపాన్‌నుంచి దుబాయికిచేరాల్సిన వేలాది లగ్జరీ కార్లు కెన్యా తీరంలో చిక్కుకుపోయాయి. ఇప్పటికే దాదాపు నాలుగువేల కార్లు ఇక్కడచిక్కుకుపోగా.. వచ్చే వారం మరో ఐదు వేల వాహనాలు రానున్నాయి. పోర్షే సహా ఆయా కంపెనీల లగ్జరీ కార్ల లోడ్ జపాన్‌లోని యోకోహామా నుంచి గత నెలలో నౌకలు బయల్దేరాయి. దుబాయ్‌లోని జాబెల్ అలీ పోర్టో వాటిని డెలివరీ చేయాల్సి ఉంది. అయితే, అంతలోనే యుద్ధం మొదలైంది. మార్చి 1న జాబెల్ అలీ పోర్టునా దాడులు జరిగాయి. దీంతో 4,000కార్లతో అక్కడికివెళ్లాల్సిన ఓ నౌకను కెన్యాలోని లాము పోర్టుకు మళ్లించారు. ఇక్కడి గిడ్డంగుల్లో ఆ కార్లను పార్క్‌చేశారు.వచ్చేవారం మరో 5,000వాహనాలతో కూడిన నౌక రానున్నట్టు నౌకాశ్రయ అధికారులు తెలిపారు.పశ్చిమాసియాలో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకునేవరకు ఈకార్లను ఇక్కడేఉంచనున్నట్లు చెప్పారు.

### వాతావరణంలోకి..


### 50 లక్షల టన్నుల కర్బన ఉద్గారాల కాలుష్యం?

అమెరికా–ఇజ్రాయెల్,ఇరాన్ యుద్ధంతో పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. డ్రోన్లు, క్షిపణులు, బాంబు దాడులతో భారీగా కర్బనఉద్గారాలు వెలువడుతున్నాయి. యుద్ధం మొదలైన 14 రోజుల్లోనే 50 లక్షల టన్నుల కార్బన్ డయాక్సైడ్ వెలువడినట్టు 'క్లైమేట్ అండ్ కమ్యూనిటీ ఇన్స్టిట్యూట్' వెల్లడించింది. భవనాల ధ్వంసంతో 24లక్షల టన్నులు,రిఫైనరీలు,గ్యాస్ ప్లాంట్లపై దాడులతో 18 లక్షల టన్నుల ఉద్గారాలు వెలువడినట్టు తెలిపింది. ఈ ఉద్గారాలతో పర్యావరణానికి 1.3 బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం వాటిల్లినట్టు ఆ సంస్థ పేర్కొంది. ఈ 14 రోజుల్లో విడుదలైన విష వాయువులు ఓ దీవి ఏడాది పొడవునా విడుదలచేసే కాలుష్య ఉద్గారాలకంటే ఎక్కువని పరిశోధకులు పేర్కొన్నారు. 11లక్షల కార్లను ఏడాది పాటు రోడ్లపై నడిపితే వచ్చే కాలుష్యం ఈ యుద్ధంవల్ల వచ్చిందన్నారు.దీనివల్ల యుద్ధం కొనసాగుతున్న ప్రాంతాల్లో యాసిడ్ (ఆమ్ల వర్షాలు) కురిసే అవకాశం కూడా ఉందన్నారు. ఈగణాంకాలు కేవలం 14 రోజులవేనని.. ముందు రోజుల్లో యుద్ధం తీవ్రమైతే కాలుష్యం మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. హార్మూజ్‌లోని చమురు ట్యాంకర్లపై దాడులవల్ల సముద్ర జలాలు కూడా విషపూరితమవుతాయని.. దానివల్ల జలచరాలు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోతాయన్నారు.

## శ్రీలంకలో మళ్లీ పెరిగిన పెట్రోలు ధర




పశ్చిమాసియా సంక్షోభం కారణంగా శ్రీలంక ఇంధన ధరలను మరోసారి భారీగా పెంచింది. ఒకేసారి 25శాతం పెంచుతున్నట్టు ప్రకటించింది.ఇరాన్,అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావంతో ఇంధన ధరలు పెరగడంతో పెంపుదల చేపట్టింది.వారంవ్యవధిలో ఇంధన ధరలను పెంచడం రెండోసారి. ధరల సవరణ అనంతరం శ్రీలంకలో లీటర్ పెట్రోల్ ధర రూ.317 నుంచి రూ.398కి చేరింది. డీజిల్ ధర లీటరుకు రూ.79 పెంచడంతో రూ.382కు చేరింది. గతవారంలోనూ శ్రీలంక ప్రభుత్వం రిటైల్ ఇంధనధరలను 8శాతం పెంచింది. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్, ఇంధన వినియోగం విషయంలో పొదుపు పాటించాలని పౌరులకు సూచించింది. 'ప్రపంచ మార్కెట్లు ఇంధన కొరతను ఎదుర్కొంటున్నాయి. ఇంధనాన్ని, విద్యుత్తు కనిష్ఠ పరిమితిలో వాడండి' అని శ్రీలంక మంత్రి నలింద జయతిస్స విజ్ఞప్తి చేశారు. ఇంధన కృత్రిమ కొరత సృష్టించొద్దని హెచ్చరించారు.తాజా పెరుగుదలతో ఇంధన వినియోగం 15శాతం, 20శాతంమేర తగ్గుతుందని ఓ అధికారి తెలిపారు. అంతే కాకుండా ఈ సమస్యను అధిగమించడం కోసం ఇప్పటికే పరిమిత స్థాయిలో ఇంధన పంపిణీ (ఫ్యూయల్ రేషనింగ్) విధానాన్ని తీసుకొచ్చింది. క్యూఆర్ కోడ్ సాయంతో కార్లకు వారానికి 15 లీటర్లు, బస్సులకు 60 లీటర్లు ఇంధనాన్ని మాత్రమే పంపిణీ చేస్తోంది.




# ఆర్సీబీ మాజీ ప్లేయర్ విధ్వంసం

**- 69 బంతుల్లో 195 పరుగులు**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ ఆటగాడు స్వస్తిక్ చికారా విధ్వంసం సృష్టించాడు. ఐపీఎల్ 2026 మినీ-వేలంలో అమ్ముడుపోని ఈ ప్లేయర్ అయోధ్య ప్రీమియర్ లీగ్‌లో అజేయంగా 195 పరుగులు చేశాడు. అయోధ్య ప్రీమియర్ లీగ్ పోరులో హిండన్ టైటాన్స్‌పై గోమతి థండర్ తరపున ఓపెనర్లుగా బరిలోకి దిగిన ప్రియాంశు పాండే, చికారా ఇన్నింగ్స్ ఆద్యంతం బ్యాటింగ్ చేసి 307 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పాండే 54 బంతుల్లో 100 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇదే సమయంలో మరో ఓపెనర్ చికారా హిండన్ టైటాన్స్ బౌలర్లపై మెరుపు దాడి చేశాడు. బౌలింగ్ చేసేందుకు కూడా టైటాన్స్ భయపడేలా విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు స్విస్తిక్ చికారా. అతడి 195 పరుగుల్లో సిక్సర్లతోనే 126 పరుగులు వచ్చాయంటే.. అతడు ఏ స్థాయిలో టైటాన్స్ బౌలర్లను ఉతికారేశాడో అర్థం చేసుకోవచ్చు. 69 బంతుల్లో 21 సిక్సర్లు, 11 బౌండరీలతో 195లి పరుగులు సాధించాడు. చికారా డబుల్ సెంచరీకి 27 పరుగుల దూరంలో 173 పరుగుల వ్యక్తిగత స్కోర్ ఉన్నప్పుడూ ఇంకా ఐదు బంతులు మిగిలి ఉన్నాయి. సిక్స్, సిక్స్, ఫోర్, డాట్ బాల్, ఆపై మరో భారీ సిక్సర్‌తో ఆ ఉత్కంఠభరితమైన ఇన్నింగ్స్‌ను చికారా ముగించాడు. అనంతరం 308 పరుగుల టార్గెట్‌తో బ్యాంటింగ్‌కు దిగిన టైటాన్స్ 218 పరుగులకే ఆలౌటైంది. టైటాన్స్ బ్యాటర్లలో శేఖర్ సిరోహి 33 బంతుల్లో 68 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. స్వస్తిక్ చికారా 2024 ఉత్తరప్రదేశ్ టీ20 లీగ్‌లో మీరట్ మావెరిక్స్ తరపున ఆడుతున్నప్పుడు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాడు. ఆ లీగ్‌లోనే అత్యధికంగా 499 పరుగులు సాధించాడు. ఆ తర్వాత కొద్దికాలానికే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ కోసం యూపీ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ దేశవాళీ టోర్నీలో అతను నాలుగు మ్యాచ్‌లలో కేవలం 15 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అతన్ని కొనుగోలు చేసింది. 2025లో ఒక్క ఐపీఎల్ మ్యాచ్‌లో కూడా ఆడకపోయినప్పటికీ, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలి టైటిల్ గెలిచిన జట్టులో చికారా సభ్యుడిగా ఉన్నాడు. ఐపీఎల్2026 వేలానికి ముందే అతడిని ఆర్సీబీ విడుదల చేయగా, ఆ వేలంలో అమ్ముడుపోలేదు.

# వారు ఐపీఎల్ టైటిల్ గెలవడం కష్టం





ఐపీఎల్ 2026 మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 28న ఆర్సీబీ-ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌తో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. అయితే ప్రస్తుతం ఆందోళన అంతా ఎస్ఆర్‌హెచ్ టీమ్ పైనే! బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉన్నా.. గొప్ప బౌలర్లలెవరూ లేకపోవడం ఆ జట్టును ఇబ్బంది పెడుతోంది. స్టార్ బౌలర్ ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా పలు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. దీంతో బౌలింగ్ లైనప్ మరింత బలహీన పడింది. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు గురించి టీమిండియా మాజీ ప్లేయర్ రాబిన్ ఉతప్ప కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ఎస్ఆర్‌హెచ్ బ్యాటింగ్ చూడటానికి రెండు కళ్లు సరిపోవు. అది అందరికీ తెలిసిన విషయమే. కానీ ఆ జట్టు టైటిల్ గెలవడం మాత్రం కష్టమే. ట్రోఫీలు గెలిపించేంది బౌలర్లు.. ఆ సమస్యే ఎస్ఆర్‌హెచ్‌కు తలనొప్పిగా మారింది. జట్టులో హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కత్, శివం మావి వంటి పేసర్లు ఉన్నారు. కానీ వారి బౌలింగ్ దళం అంత ప్రభావం చూపుతుందని అనిపించట్లేదు. హైదరాబాద్ జట్టు టైటిల్ కోసం గట్టి పోటీనివ్వలేదని మాత్రం అర్థమవుతోంది. హోం గ్రౌండ్ హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో పిచ్‌లు పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటాయి. ఇక్కడ పేస్‌తో బౌలింగ్ చేయడం కంటే ఓ ప్రణాళికతో బంతులు సంధించాల్సి ఉంటుంది. ఇతర జట్టు కూడా భారీ స్కోర్లు చేసే అవకాశాలు ఉంటాయి. వారిని కట్టడి చేయగల బౌలర్లే ఎస్ఆర్‌హెచ్‌లో లేరు. ఈ స్టేడియంలో షమీ లాంటి బౌలర్‌కే పెద్దగా ఫలితం రాలేదు. భువనేశ్వర్ కుమార్ లాంటి తెలివైన బౌలర్ జట్టుకు అవసరం. గత సీజన్‌లో అభిషేక్ శర్మ, హెడ్, క్లాసెన్ మినహా ఎవరూ రాణించలేదు. టాపార్డర్ విఫలమైతే లక్ష్యాన్ని కాపాడుకోలేక తిప్పలు పడ్డారు. ఈసారి కూడా బౌలింగ్ విభాగంపై ఫ్రాంచైజీ దృష్టి పెట్టలేదు. అందుకే ఎస్ఆర్‌హెచ్ టైటిల్ కోసం గట్టి పోటీని ఇవ్వడం కష్టమే' అని ఉతప్ప అభిప్రాయపడ్డాడు.

# ప్రేక్షకులు లేకుండానే పీఎస్ఎల్

## అభిమానులకు నఖ్వీ క్షమాపణలు

మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు, ఇంధన కొరత ప్రభావంతో పాకిస్థాన్ సూపర్ లీగ్ నిర్వహణలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. మార్చి 26న ప్రారంభం కానున్న ఈ లీగ్‌ను ప్రేక్షకులు లేకుండానే నిర్వహించనున్నట్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ తెలిపారు. ఆదివారం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా అభిమానులకు క్షమాపణలు చెప్పారు. పీఎస్ఎల్‌లో అన్నీ మ్యాచ్‌లు కేవలం లాహోర్, కరాచీ నగరాల్లోనే జరుగనున్నాయి. ప్రారంభ వేడుకను కూడా రద్దు చేశారు. పరిస్థితులు మెరుగుపడితే చివరి దశలో ప్రేక్షకులను అనుమతించే అవకాశాన్ని పరిశీలిస్తామని నఖ్వీ తెలిపారు. ఇరాన్-అమెరికా-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం ఏర్పడింది. దీనిపై పాకిస్థాన్ ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని నఖ్వీ చెప్పారు. ఇంధనాన్ని ఆదా చేయడానికి ప్రజలు ప్రయాణాలను తగ్గించాలని, పాఠశాలలు మూసివేసి 'వర్క్ ఫ్రం హోమ్' విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 'ప్రస్తుతం ప్రపంచంలో పరిస్థితులు బాగా లేవు. యుద్ధం కారణంగా చమురు కొరత ఏర్పడిన సంగతి తెలిసిందే. ఓ వైపు ప్రజలకు ప్రయాణాలు తగ్గించమని చెబుతూ.. మరోవైపు వేలాది మంది స్టేడియాలకు వచ్చి క్రికెట్ మ్యాచ్‌లు చూడాలని చెప్పడం సరైంది కాదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఆదాయం కోల్పోయిన ఫ్రాంచైజీలకు నష్టపరిహారం అందజేస్తాం. మరీ ముఖ్యంగా తొలిసారిగా పీఎస్ఎల్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వాల్సిన పెషావర్ అభిమానులకు క్షమాపణలు చెబుతున్నా. పరిస్థితులను అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా' అని నఖ్వీ తెలిపారు.





# నాలుగో టీ20లోనూ న్యూజిలాండ్ విజయం

## దక్షిణాఫ్రికాపై సిరీస్ కైవసం



న్యూజిలాండ్ మహిళల జట్టు టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. వెల్లింగ్టన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగో టీ20లో కివీస్ జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ఓ మ్యాచ్ మిగిలి ఉండగానే కిరీస్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ప్రొటీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేసింది. సౌతాఫ్రికా ఆల్ రౌండర్ అనేరీ డెర్క్సెన్ మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. కేవలం 32 బంతుల్లో 8 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 55 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఆమెతో పాటు లాస్ 30 పరుగులతో ఆకట్టుకుంది. ఇక కివీస్ బౌలర్లలో జెస్ కెర్ 3 వికెట్లతో అదరగొట్టింది. అనంతరం 160 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ జట్టు 18.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. న్యూజిలాండ్ స్టార్ ఆల్‌రౌండర్ సోఫీ డివైన్ మరోసారి విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడి ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. కేవలం 34 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 64 పరుగులు చేసింది. డివైన్‌తో పాటు అమీలియా కేర్ 29 బంతుల్లో 31 పరుగులతో రాణించింది. సౌతాఫ్రికా బౌలర్లలో క్లో ట్రయాన్ 2 వికెట్లు సాధించింది. అన్నేరీ డెర్క్సెన్, మ్లబా చెరో వికెట్ పడగొట్టారు. ఇక ఇరు జట్ల మధ్య నామమాత్రపు ఐదో టీ20 క్రైస్ట్‌చర్చ్ వేదికగా మార్చి 25న జరగనుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును జెస్ కెర్ అందుకుంది.

# ఢిల్లీ జట్టులోకి పృథ్వీ షా పునరాగమనం




ఐపీఎల్ 2026 మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. అయితే ఏడేళ్ల పాటు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించిన టీమిండియా ప్లేయర్ పృథ్వీ షాను 2025 సీజన్ వేలానికి ముందు ఆ ఫ్రాంచైజీ విడుదల చేసింది. ఆ తర్వాత ఇతర ఫ్రాంచైజీలేవీ అతడిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపలేదు. దీంతో అతడి కెరీర్‌లో అనిశ్చితి నెలకొంది. ఫామ్ లేమితో ఇబ్బందులు పడి ఐపీఎల్‌కు దూరమైన పృథ్వీ షాను ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రూ.75 లక్షలకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నేడు అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ శిబిరంలో చేరాడు.ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు. ఫ్యాన్స్‌ను ఉద్దేశించి మాట్లాడాడు. 'కొట్లా (ఇప్పుడు అరుణ్ జైట్లీ) మైదానం.. ఆ శబ్దం, నిశ్శబ్దం.. అక్కడ ఆడిన ఏ మ్యాచ్‌ను నేను మరువలేను. ఇది నన్ను ఓ గొప్ప ఆటగాడిగా తీర్చిదిద్దిన స్టేడియం. కొన్ని కథలకు ముగింపు అంటూ ఉండదు.. అవి మళ్లీ తిరిగి పుడతాయి. ఢిల్లీ.. నీ బిడ్డ తిరిగొచ్చాడు' అని షా భావోద్వేగానికి గురయ్యాడు. దీనికి సంబంధించిన వీడియో ఢిల్లీ క్యాపిటల్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. 'మన ప్లేయర్ తిరిగి తన సొంత గూటికి చేరడాం టూ' ఆ వీడియోకు క్యాప్షన్ ఇచ్చింది. అండర్ 19 ప్రపంచకప్ 2018లో భారత జట్టుకు పృథ్వీ షా కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతడి నాయకత్వంలో టీమిండియా వరల్డ్ కప్‌ను ముద్దాడింది. అప్పట్లో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ పృథ్వీని రూ.1.2కోట్లకు కొనుగోలు చేసింది. మొత్తంగా 79 మ్యాచ్‌ల్లో 1892 పరుగులు చేశాడు. అందులో 14 హాఫ్ సెంచరీలున్నాయి. ఇదిలా ఉండగా గత సీజన్‌లో ఢిల్లీ జట్టు ప్లే ఆఫ్స్ అవకాశాన్ని తృటిలో కోల్పోయింది. ఐదో స్థానంతో లీగ్ నుంచి నిష్క్రమించింది. ఆ జట్టుకు ఐపీఎల్ ట్రోఫీ ఇంకా అందని ద్రాక్షగానే ఉంది. ఈసారైనా కప్పు కొట్టాలని ఉవ్విళూరుతోంది. కాగా ఈ సీజన్‌లో ఢిల్లీ తన తొలి మ్యాచ్‌ను ఏప్రిల్ 1న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో ఆడనుంది.

## చెన్నై చేపాక్ స్టేడియంలో ఐపీఎల్ సందడి





చైతన్య రథం
సినిమా
సోమవారం 23 మార్చి 2026 X

# సెల్యూట్ ఆదిత్య ధర్!





బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ 'కంగనా రనౌత్' వివాదాస్పద విషయాలతో ఘాటైన వ్యాఖ్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. పైగా ఆమె సోషల్ మీడియాలో ఎప్పుడూ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటుంది. అయితే, తాజాగా ఆదిత్యధర్ చిత్ర పరిశ్రమలోకి రావాలనే ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు అంటూ ఆయనపై కంగనా ప్రశంసల వర్షం కురిపించింది. సహజంగా విమర్శలు చేసే అలవాటున్న కంగనా.. ఇలా ప్రశంసలు కురిపించటంతో.. ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇంతకీ కంగనా ఏం మాట్లాడిందంటే.. "ధురంధర్' విజయంలో గొప్ప విషయం ఏమిటంటే ఆదిత్య ధర్ దర్శకుడిగా స్టార్‌డమ్ సంపాదించుకున్నారు. హాలీవుడ్ స్టార్ దర్శకులు ఎల్లప్పుడూ నటులకంటే గొప్పవారు. కానీ, మనం మన దర్శక నిర్మాతలకు ఎప్పుడూ తగినంత గౌరవం, గుర్తింపు ఇవ్వము. అందుకే చాలామంది నటులు కావాలని మాత్రమే కోరుకుంటారు. ఇప్పుడు ఇక్కడ హీరోల కన్నా ఎక్కువగా వెలిగిపోతున్న ఒక సూపర్ స్టార్ దర్శక నిర్మాత ఉన్నారు. సెల్యూట్ ఆదిత్య ధర్" అని తన పోస్ట్‌లో కంగనా రాసుకొచ్చింది.

# టికెట్ ధర తగ్గించిన ఉస్తాద్



పవన్ కళ్యాణ్ హీరోగా హీరోయిన్లు శ్రీలీల, రాశీఖన్నా కలయికలో దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించిన సినిమానే ఉస్తాద్ భగత్ సింగ్. ఉగాది కానుకగా వచ్చిన సినిమాలో మంచి మాస్ ఎలిమెంట్స్, ఎంటర్టైన్మెంట్ కూడా ఉండడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో సాలిడ్ వీకెండ్ ఈ సినిమాకి దక్కుతుంది. ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక్క ఆంధ్రప్రదేశ్ వరకు తమ సినిమాకి టికెట్ ధరల హైక్‌లు వచ్చిన సంగతి తెలిసిందే. చాలామందికి ఈ టికెట్ ధరలు పెంచడం అనేది ఒకింత, మెయిన్‌గా ఫ్యామిలీ ఆడియెన్స్‌ని థియేటర్స్‌కి దూరం చేస్తున్నాయి. సో ఎట్టకేలకు ఉస్తాద్ భగత్ సింగ్ మేకర్స్ ఈ సోమవారం నుంచే ఏపీలో సాధారణ టికెట్ ధరలతో సినిమాని ప్రదర్శితం చేయనున్నట్టు ఖరారైంది. మరి ఈ స్టెప్ ఎంతవరకు సినిమాకి ప్లస్ అవుతుందో చూడాలి. ఇక ఈ సినిమాకి దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తే, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు.

# రౌడీ ప్రాజెక్టులో స్పెషల్ ఎపిసోడ్



విజయ్ దేవరకొండ హీరోగా దర్శకుడు రవికిరణ్ కోలా తెరకెక్కిస్తున్న సినిమా 'రౌడీ జనార్ధన'. కాగా సినిమా సెకండ్ హాఫ్‌లో ఓ స్పెషల్ ఎపిసోడ్ ఉందట. ఈ ఎపిసోడ్ కోసం రవికిరణ్ కోలా ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ఎపిసోడ్‌ను ముంబైలో షూట్ చేయనున్నారు. ముంబై స్లమ్ ఏరియా చుట్టూ ఎపిసోడ్ నడుస్తోందట. గతంలో జరిగిన షెడ్యూల్‌లో ఈ ఎపిసోడ్‌కి సంబంధించి కొన్ని సీన్స్‌ను షూట్ చేశారు. కాగా స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు నిర్మిస్తున్న సినిమాలో సీనియర్ హీరో రాజశేఖర్ కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే. అన్నట్టు రాజశేఖర్ పాత్ర అండ్ ఆయన లుక్ మునుపెన్నడూ చూడని రీతిలో ఉంటుందట. ఇప్పటికే, లుక్ టెస్ట్ కూడా పూర్తయినట్లు తెలుస్తోంది. కాగా ఈ సినిమా కథ గ్రామీణ నేపథ్యంలో సాగనుంది. ఈ సినిమాలో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ నటించనుంది. మొత్తానికి ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.

# కల్కి.. సీక్వెల్ షూట్‌లో జెడి?



ప్రభాస్ హీరోగా నటించిన "కల్కి 2898 ఏడీ" బ్లాక్ బస్టర్ హిట్ సాధించింది. అటు కలెక్షన్స్‌లోనూ సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఈ సినిమా సీక్వెల్ షూటింగ్ కొన్ని రోజుల క్రితం ప్రభాస్ లేకుండానే ప్రారంభమైంది. హైదరాబాద్‌లో అమితాబ్ బచ్చన్‌పై కొన్ని సన్నివేశాలు షూట్ చేశారు. ఇప్పుడు,ఒక కొత్తపుకారు వినిపిస్తోంది. దుల్కర్ సల్మాన్, అమితాబ్ బచ్చన్‌లతో పాటు నటుడు జె.డి. చక్రవర్తి కూడా హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రస్తుత షెడ్యూల్ షూట్‌లో జాయిన్ అయ్యారని టాక్ నడుస్తోంది. మరి జెడి చక్రవర్తిని ఎప్పుడు ఎంపిక చేశారు, ఆయన పాత్ర ఏమిటి ? అనేది చూడాలి. ఈ సీక్వెల్‌లో ఒక ముఖ్యమైన పాత్ర కోసం నేచురల్ యాక్ట్రెస్ సాయిపల్లవిని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలలో రూపొందుతున్న చిత్రంలో లోకనాయకుడు కమల్‌హాసన్ ప్రధాన ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. 'కల్కి సీక్వెల్'కు 'కర్ణ 3102 బీసీ' అనే టైటిల్‌ను ఖరారు చేస్తున్నారని టాక్. పైగా ఈ సీక్వెల్‌లో పురాణాల లెంగ్త్ ఎక్కువగా ఉంటుందట. ఎలాగూ కల్కి ఎండింగ్‌ను కూడా కర్ణుడు పాత్రపై ముగించారు కాబట్టి, కల్కి సీక్వెల్ మొత్తం కర్ణ పాత్ర చుట్టూ తిరుగుతందనే అనుకోవాలి.

# రాజమౌళి రూట్‌లో అట్లీ..!

సినిమాపై అంచనాలను పెంచడంలో గోప్యత కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విషయంలో ఒకప్పుడు దర్శకధీరుడు రాజమౌళికు ప్రత్యేక గుర్తింపు ఉండేది. తన సినిమాల సెట్స్‌పై చిన్న సమాచారం కూడా బయటకు రాకుండా కఠినమైన నియమాలు అమలు చేస్తూ, కథ, పాత్రల లుక్స్ అన్నీ ప్రేక్షకులకు సర్‌ప్రైజ్‌గా ఉంచేవారు. ఆయన సినిమాలకు సంబంధించిన ప్రతి అంశం పూర్తిగా రహస్యంగా ఉంచడమే ఆయన ప్రత్యేకతగా నిలిచింది. అయితే ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబుతో తెరకెక్కిస్తున్న 'వారణాసి' ప్రాజెక్ట్ విషయంలో రాజమౌళి తన పాత విధానాన్ని కొంతవరకు మార్చుకున్నట్టు కనిపిస్తోంది. గతంలో టీజర్ లేదా ట్రైలర్ విడుదలయ్యే వరకు ఎలాంటి అప్‌డేట్స్ ఇవ్వని ఆయన, ఇప్పుడు మాత్రం సినిమా నిర్మాణానికి సంబంధించిన చిన్న చిన్న విషయాలను బయటకు రానిస్తున్నాడు.

మరోవైపు, కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ మాత్రం పూర్తిగా భిన్నమైన మార్గాన్ని ఎంచుకున్నట్టు తెలుస్తోంది. అల్లు అర్జున్‌తో తెరకెక్కిస్తున్న భారీ ప్రాజెక్ట్ విషయంలో గోప్యతకు అత్యధిక



ప్రాధాన్యత ఇస్తున్నాడు అట్లీ. ఈ సినిమాకు సంబంధించిన జానర్, కథ, పాత్రల లుక్స్, నటీనటుల వివరాలు వంటి ఏ అంశం కూడా ఇప్పటివరకు అధికారికంగా బయటకు రాలేదు. సినిమా ప్రారంభమై నెలలు గడిచినా ఒక్క అప్‌డేట్ కూడా ఇవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన నియమాలు పాటిస్తోంది. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరుగుతోంది. గోప్యతను కచ్చితంగా పాటిస్తూ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్ ఇవ్వాలనే ఉద్దేశంతో అట్లీ ముందుకెళ్తున్నాడని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది.

# అది సినిమా.. అలాగే చూడండి

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్‌సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో రూపొందిన 'ధురంధర్–2' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. ఈ చిత్రంలో 2016నాటి 'నోట్ల రద్దు'ను చూపించిన విధానంపై ఇప్పుడు తీవ్ర చర్చ నడుస్తోంది. ఈ సినిమాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన నోట్ల రద్దు నిర్ణయాన్ని 'ఆపరేషన్ గ్రీన్ లీఫ్' అనే పేరుతో ఒక రహస్య ఆపరేషన్‌గా చిత్రీకరించారు. పాకిస్థాన్‌తో సంబంధమున్న ఉగ్రవాద నెట్‌వర్క్‌లకు నిధులను అడ్డుకోవడమే దీని ప్రధాన ఉద్దేశమని సినిమాలో చూపించారు. దీనిపై విమర్శలు వస్తుండగా..



తాజాగా ఇదే విషయంపై ప్రముఖ బాలీవుడ్ సింగర్, సంగీత దర్శకుడు విశాల్ దద్లానీ ఎక్స్ వేదికగా స్పందించాడు.

ధురంధర్–2 సినిమా వలన కొత్తగా ప్రచారంలోకి వస్తున్న చెత్తను చూస్తుంటే ఒక విషయం గుర్తుంచుకోవాలి. సినిమా అనేది కేవలం వినోదం మాత్రమే. రాజకీయ ప్రచారం కాదు. అలాగే వాస్తవాలు ఎప్పటికీ వాస్తవాలే. నోట్ల రద్దు వలన ఇండియాలో నల్లధనం పూర్తిగా అంతం కాలేదు. అలాగే నోట్ల రద్దు తర్వాత కూడా పుల్వామా, పహల్గామ్‌వంటి భారీ ఉగ్రదాడులు జరిగాయని గుర్తుంచుకోవాలి. సినిమాలను సరదా కోసం చూడండి, కానీ సమాచారం, చరిత్ర కోసం మంచి బుక్స్, వెబ్‌సైట్‌లను వెతుక్కోండి అంటూ ప్రజలకు ఆయన హితవు పలికాడు.

## పెద్ది ఐటెమ్‌లో

# మృణాల్?

రామ్‌చరణ్ ప్రాజెక్టు 'పెద్ది'కి మిగిలివున్న కీలక అంశాల్లో ఒకటైన ఐటెం సాంగ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు బుచ్చిబాబు స్పెషల్ సాంగ్ కోసం సరైన హీరోయిన్ ఎంపికపై కొంత కాలంగా తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. మొదట ఈ పాటలో ముగ్గురు లేదా నలుగురు హీరోయిన్లను తీసుకోవాలనే ఆలోచన ఉన్నప్పటికీ, సమయం తక్కువగా ఉండటంతో ఆ ప్లాన్‌ను విరమించుకున్నట్టు సమాచారం. తాజాగా ఈ స్పెషల్ సాంగ్‌లో రామ్‌చరణ్ సరసన నటించేందుకు మృణాల్ ఠాకూర్‌ని ఎంపిక చేసినట్టు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వాస్తవానికి ఈ వార్త కొద్దిరోజుల క్రితమే వినిపించినా, అధికారికంగా ఎలాంటి క్లారిటీ లేదు. అయితే ఇటీవల మృణాల్ ఠాకూర్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు,ఆమె హైదరాబాద్‌లో ఉన్నట్టు తెలియజేసే పోస్టులు ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. ఆమె 'పెద్ది' పాట షూట్ కోసమే నగరానికి వచ్చినట్టు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. ఇక మృణాల్ ప్రస్తుతం అడివి శేష్‌తో కలిసి నటిస్తున్న 'డెకాయిట్' సినిమా ప్రమోషన్లతో కూడా బిజీగా ఉన్నారు. ఏప్రిల్ 10న విడుదల కానున్న చిత్రం కోసం ఆమె డేట్లను టీమ్ ప్రత్యేకంగా ప్లాన్ చేసింది. ఈప్రమోషన్ల మధ్యలో లభించే గ్యాప్‌లోనే 'పెద్ది' ఐటెం సాంగ్ షూట్ పూర్తి చేయాలని యూనిట్ భావిస్తోందట.